సాక్షి 24|7

కర్నూలు

బుధవారం 30-8-2017

బై బై గణేశా..



నంద్యాలలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

8,9లో



- 'మీసేవ'లో దరఖాస్తు చేసినా అందని ధ్రువపత్రాలు
- తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి
- చేయి తడపందే ధ్రువపత్రం వస్తే ఒట్టు
- నిబంధనల ప్రకారం మీసేవలో దరఖాస్తు చేస్తే చాలు
- నిర్ణీత గడువులోపు ఆమోదించాలి
- ఇవేవీ పట్టించుకోని రెవెన్యూ అధికారులు

పని కావాలంటే..

పైసలివ్వాల్సిందే!

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన వై.లక్ష్మీదేవి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం జూలై 17న కర్నూలులోని మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అప్లికేషన్ నంబర్ ఎఫ్ఏఎంసీ 01170088503. దరఖాస్తుతో పాటు నోటరీ అఫిడవిట్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు సమర్పించారు. తర్వాత ఆమె తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లలేదు. దీంతో రెవెన్యూ అధికారులు ఆ దరఖాస్తును తిరస్కరించారు.

కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన చంద్రకాంత్ బీసీ–డీ సర్టిఫికెట్ కోసం తగిన ఆధారాలతో మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేశారు. రూ.35 చొప్పున ఫీజు చెల్లించి మూడు సార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకపోయింది. దీంతో నాల్గో సారి దరఖాస్తు చేసుకున్నారు. అన్ని డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ ప్రతిసారీ తిరస్కరిస్తున్నారని చంద్రకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

7

మృత్యుశకటం

- ఇంటర్ విద్యార్థినులపై దూసుకెళ్లిన టిప్పర్
- ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు
- ఓర్వకల్లు వద్ద ఘటన
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



ప్రమాదానికి కారణమైన టిప్పర్

ఉదయం తొమ్మిదిన్నర అవుతోంది. మరికొద్ది సేపట్లో కాలేజీ మొదలవుతుంది. దీంతో విద్యార్థినులంతా చకచకా నడుచుకుంటూ కాలేజీకి బయలుదేరారు. మరో రెండు నిమిషాల్లో అక్కడికి చేరుకుంటారు. ఇంతలోనే టిప్పర్ రూపంలో మృత్యుశకటం దూసుకొచ్చింది. ఓ విద్యార్థినిని మాంసపు ముద్దలా మార్చేసింది. మరో ఏడుగురిని గాయపరిచింది. ఈ ఘటన మంగళవారం ఓర్వకల్లులో చోటుచేసుకుంది.

2లో





కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జట్టి

మృత్యు శకటం

ఓర్వకల్లు:

ఓర్వకల్లు మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు మండల కేంద్రంలోని ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. వీరు ప్రతిరోజూ ఆటోలు, బస్సుల్లో ఓర్వకల్లు బస్టాండుకు చేరుకుని.. అక్కడి నుంచి జాతీయ రహదారి వెంట నడుచుకుంటూ కళాశాలకు చేరుకుంటుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం శకునాల గ్రామానికి చెందిన మహాలక్ష్మి, నిర్మల, శోభారాణి, మాధవి, హుశేనాపురం గ్రామానికి చెందిన శాంతకుమారి, మమత, కాల్వ గ్రామానికి చెందిన సుస్మిత, ఓర్వకల్లుకు చెందిన పరిమళ స్థానిక బస్టాండు వద్ద నుంచి రోడ్డు వెంట నడుచుకుంటూ కళాశాలకు బయలుదేరారు. మరో రెండు నిమిషాలలో కళాశాలకు చేరుకుంటారు. అయితే.. ఈలోపే వెనుక వైపు నుంచి టిప్పర్ వేగంగా వచ్చి వారిపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో హుశేనాపురానికి చెందిన శాంతకుమారి(16) అక్కడికక్కడే చనిపోయింది. మిగతా ఏడుగురు గాయపడ్డారు. అదే సమయంలో రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ చంద్రబాబు నాయుడు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో శకునాలకు చెందిన మహాలక్ష్మి(16) పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణంరెడ్డి, అధ్యాపకులు సంఘటన స్థలానికి చేరుకుని తమ వద్ద ఉన్న సెల్ నంబర్ల ఆధారంగా బాధిత పిల్లల తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని బోరున విలపించారు. శాంతకుమారి మృతదేహం మాంసం ముద్దలా ఉండడంతో అది చూసి కుటుంబ సభ్యులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. శాంతకుమారి తండ్రి సోమన్న మరణించారు. తల్లి నీలమ్మ బధిరురాలు (మూగ–చెవిటి). దీంతో ఆమె అవ్వ వద్ద ఉంటూ చదువుకునేది.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రమాద విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, పాణ్యం బీజేపీ నాయకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, కర్నూలు ఆర్డీఓ హుసేసాహెబ్, తహసీల్దార్ శ్రీనాథ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ, టీడీపీ మండల కన్వీనర్లు లక్ష్మీకాంత రెడ్డి, గోవిందరెడ్డి ,గ్రామ సర్పంచు పెద్దయ్య తదితరులు బాధితులను పరామర్శించారు. ఓర్వకల్లు రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని గౌరు చరితారెడ్డి, వెంకటరెడ్డి అన్నారు. ఇకమీదట పునరావృతం కాకుండా చూడాలన్నారు.

బోల్తా పడిన టిప్పర్

ప్రమాదానికి కారణమైన టిప్పర్ రోడ్డు పక్కనగల ఇనుప స్తంభాన్ని బలంగా ఢీకొని 20 అడుగుల దూరంలో బోల్తా పడింది. కాగా.. ఇది మండలంలోని వెంకటాపురం వద్దనున్న శ్రీలక్ష్మి రోడ్డు మెటల్ కంపెనీకి చెందినది. ఈ కంకర కంపెనీని కర్నూలు మాధవనగర్‌లో నివాసముంటున్న నారాయణరెడ్డి, బనగానపల్లెకు చెందిన మరో నలుగురు భాగస్వాములు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. టిప్పర్ సిమెంటు కంకర మిశ్రమాన్ని కర్నూలుకు తరలిస్తూ ప్రమాదానికి కారణమైంది. పరిస్థితిని గమనించిన టిప్పర్ డ్రైవర్ గోవిందు వాహనం అద్దాలను పగులగొట్టుకుని పరారయ్యాడు. అందులో లభించిన మద్యం సీసాను బట్టి అతను మద్యం మత్తులో డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. డ్రైవర్‌తో పాటు యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టి, ఇన్‌చార్జ్ సీఐ మహేశ్వరరెడ్డి పరిశీలించారు.



సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందిన విద్యార్థిని శాంతకుమారి (ఇన్‌సెట్‌లో) శాంతకుమారి (ఫైల్‌ఫోటో)

గాయపడ్డ విద్యార్థినులకు మెరుగైన వైద్యం : కలెక్టర్

కర్నూలు(హాస్పిటల్): ఓర్వకల్లు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇంటర్ విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందిస్తామని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ చెప్పారు. కర్నూలు సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలెక్టర్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన విధానం గురించి విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి అనే విద్యార్థిని పరిస్థితి ఆందోళనగా ఉందని, మిగిలిన వారు స్వల్పగాయాలతో బయటపడ్డారన్నారు. వీరందరికీ మెరుగైన వైద్యం అందించేలా వైద్యులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.



నృత్యంతో హోరెత్తిస్తున్న రాజేశ్వరి డ్యాన్స్ ట్రూప్ సభ్యులు

ఆకట్టుకున్న 'జబర్దస్త్' ప్రదర్శన




కార్యక్రమానికి భారీసంఖ్యలో హాజరైన జనం (ఇన్‌సెట్‌లో) హైపర్ ఆది టీం కామెడీ షో

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మాధవనగర్ శివరామాలయం పార్కులో విజయ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై మంగళవారం రాత్రి ప్రదర్శించిన జబర్దస్త్ లైవ్ కామెడీషో భక్తులను ఆకట్టుకుంది. హైపర్ ఆది గ్రూప్ సభ్యులు ఆది, రైజింగ్‌రాజు, శాంతి స్వరూప్, దొరబాబు తమ హాస్య ప్రదర్శనలతో నవ్వుల జల్లులు కురిపించారు. అనంతరం రాజేశ్వరి డ్యాన్స్ ట్రూప్ డోర్ నెంబర్ వన్ అనే పాటకు, మరో ట్రూప్ సయ్యా.. సయ్యా.. అనే పాటకు చేసిన డ్యాన్స్‌లు ప్రేక్షకులను ఆనంద డోలికల్లో విహరింపజేశాయి. మిమిక్రీ ఆర్టిస్ట్ ఉస్మాన్ బాషా తన కళతో భక్తులను అలరింపజేశారు. విజయవినాయకుని వద్ద ఉదయం వెండి పుష్పాలతో అష్టోత్తర శివనామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఆయన సతీమణి పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి మార్గంలో పయనిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. ఉత్సవ కార్యక్రమాలకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాండ్ర ఉమాదేవి కూడా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతలపై కేసు కొట్టివేత

ఆళ్లగడ్డ: దాడి కేసులో వైఎస్‌ఆర్‌సీపీ నేతలపై టీడీపీ నాయకుడు కుమార్ రెడ్డి పెట్టిన కేసును ఆళ్లగడ్డ కోర్టు మంగళవారం కొట్టివేసింది. వివరాలిలా ఉన్నాయి.. 2014 మే 4న పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో తనపై ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, గంగుల సుభాష్‌రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, గంగుల జయసింహారెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి దాడి చేసి గాయపరిచారని పట్టణ పోలీస్ స్టేషన్ కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సాక్ష్యాధారాలు లభించకపోవడంతో జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ కేసు కొట్టి వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నిందితుల తరపున లాయర్ సోమశేఖర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

గొర్రెల అపహరణ

– పట్టుబడిన జీపు, డ్రైవర్



పోలీసుల అదుపులో జీపు, డ్రైవర్ చాంద్‌బాషా

కృష్ణగిరి (వెల్దుర్తి రూరల్): కటారుకొండ, పులిచెర్ల మధ్యలో కొండపై ఉన్న గొర్రెలను ఓ దొంగల ముఠా అపహరించింది. ఈ క్రమంలో ఓ జీపు డ్రైవర్ వాహనంతో సహా పట్టుబడ్డాడు. గొర్రెల పెంపకందారుల వివరాల మేరకు.. కటారు కొండకు చెందిన సురేశ్, నరేంద్ర, రామకృష్ణ, లాలప్ప గ్రామ సమీపంలోని ఓ కొండపై సోమవారం రాత్రి గొర్రెల(1,200)ను నిలుపుకొని నిద్రించారు. అర్ధరాత్రి తర్వాత ఓ ముఠా మూడు వాహనాలతో గొర్రెలను అపహరించేందుకు యత్నించింది. మందలో అలికిడి కావడంతో పెంపకందారులు అప్రమత్తమయ్యారు. ఇది గమనించిన ముఠా సభ్యులు రెండు వాహనాల్లో 15 గొర్రెలను వేసుకుని ఉడాయించారు. అయితే ఓ జీపు డ్రైవర్ వాహనంతో సహా వారికి పట్టుబడ్డారు. జీపు డ్రైవర్ సమాచారం మేరకు..వెల్దుర్తి, గుంతకల్ తదితర రైల్వేస్టేషన్లల వద్ద విచారించినా ఫలితం లేకపోయింది. డ్రైవర్‌ను చిన్నహోతూరుకు చెందిన చాంద్‌బాషాగా గుర్తించారు. ముఠా సభ్యులు ఎమ్మిగనూరు మండలం కడివెళ్లకు చెందిన వారని డ్రైవర్ సమాచారమిచ్చాడు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించినట్లు ఎస్‌ఐ సోమ్లానాయక్ తెలిపారు.

కొనసాగుతున్న వర్షాలు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో చెదురు మదురు వర్షాలు పడుతునే ఉన్నాయి. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. 35 మండలాల్లో 1.0 మి.మీ నుంచి 35.0 మి.మీ వరకు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చిప్పగిరిలో 35 మి.మీ, ఆ తర్వాత ఉయ్యాలవాడలో 28.6, డోన్ 25.6, బనగానపల్లి 22.4, సంజామల 21.8, పాణ్యం 19.2, గోస్పాడు 18.8, చాగలమర్రి 18.0, ఆళ్లగడ్డ 17.4, ప్యాపిలిలో 17.4 మి.మీ ప్రకారం వర్షాలు కురిశాయి. ఆగస్టు సాధారణ వర్షపాతం 135 మి.మీ కాగా.. ఇప్పటి వరకు 178.2 మి.మీ అంటే 32 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

ముచ్చుమర్రి.. నత్తతో పోటీ!

- జాతికి అంకితమై 8 నెలలైనా పూర్తి కాని పంప్‌ల ఏర్పాటు
- అసంపూర్తిగా హంద్రీనీవా, అప్రోచ్ చానెల్ పనులు
- పొంతనలేని మంత్రుల మాటలపై రైతుల ఆగ్రహం

పగిడ్యాల:

రాయలసీమ పట్టిసీమగా అభివర్ణిస్తున్న ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం పనులు నత్తతో పోటీపడుతున్నాయి. 16 పంప్‌ల సామర్థ్యంతో రూపుదిద్దుకుంటున్న ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. అసంపూర్తి ప్రాజెక్ట్‌నే ఆర్భాటంగా ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీకి అంకితం చేసినా ఇంకా ప్రాజెక్ట్ తుది రూపును దాల్చకపోవడం శోచనీయం. రూ.360 కోట్ల వ్యయంతో ప్రారంభమైన రాయలసీమ వరదాయినికి ఇప్పటికే ప్రభుత్వం రూ.320 కోట్లు ఖర్చు చేసినట్లు రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గత నెల 22వన ప్రాజెక్ట్‌ను సందర్శించి వెల్లడించారు. కోట్ల రూపాయాలు తరిగిపోతున్నా ప్రాజెక్ట్ మాత్రం ఇంకా పూర్తి కాకపోవడంపై కేసీ ఆయకట్టు రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ నీటిపారుదల శాఖ మాత్యులు మూడు దఫాలుగా ప్రాజెక్ట్‌ను సందర్శించిన అసంపూర్తిగా నిలిచిపోయిన అప్రోచ్ కాలువ పనులను పరిశీలించకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంప్‌హౌస్ నుంచి సిద్ధేశ్వరం వరకు నది లో లెవెల్ వరకు త్రవ్వి అప్రోచ్ చానెల్ పనులు అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. డిజైన్ ప్రకారం కాలువను త్రవ్వాల్సిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా కాలువ నిర్మాణ పనులు చేయడం పలు విమర్శలకు తావీస్తోంది. పంప్‌హౌస్ నుంచి నది లో లెవెల్ వరకు అనగా 6 కిలోమీటర్లకు పైగా ఉండే ఈ కాలువ మూడు కిలోమీటర్లకు పైగా లోతుకు త్రవినట్లు సమాచారం. మిగిలిన కాలువ పనులను తవ్వకపోవడం, మద్య మద్యలో ర్యాంప్‌లు తొలగించకపోవడం, కాలువ పొడవునా ఉండే తండ్‌లు(తెంతేలు) అలాగే వదిలేశారు. ఈ పనులు చేయకపోతే నెల రోజులకు సరిపడే నీటిని కోల్పాయే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రజలకు మాత్రం ఎత్తిపోతల పనులు ఆగస్టు చివరి నాటికి పూర్తవుతాయని రాయలసీమ గుండె చప్పుడుగా ముచ్చుమర్రి మారబోతోందని మంత్రులు నమ్మించే ప్రయత్నం చేయడం విమర్శలకు తావిస్తోంది.


పంప్‌హౌస్ నుంచి నది లో లెవెల్ వరకు తీయాల్సిన కాలువను అసంపూర్తిగా వదిలేసిన వైనం

హంద్రీనీవాకు 12 పంప్‌లు

16 పంప్‌లతో రూపుదిద్దుకుంటున్న ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి 12 పంప్‌లు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ద్వారా మల్యాల పంపింగ్ స్టేషన్–1కి 800 అడుగుల నుంచి నీటి సరఫరా చేయాల్సి ఉంది. ఈ పనులలో ఇప్పటి వరకు 4 పంప్‌ల పనుల పూర్తి చేసి మరో రెండు మోటర్లను అమర్చినట్లు మేగా ఇంజినీరింగ్ సైట్ మేనేజర్ రాముడు పేర్కొంటున్నారు. మిగిలిన ఆరు పంప్‌లను రెండు నెలల్లో పూర్తి చేస్తామని, కేసీ కాలువకు కేటాయించిన నాలుగు పంప్‌లలో మూడు పంప్‌లను అమర్చామని మిగిలిన ఒక పంప్ పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తామని వెల్లడిస్తున్నారు.

పనులు జరుగుతున్నాయి: రెడ్డిశేఖర్‌రెడ్డి, జలవనరుల శాఖ ఈఈ

అప్రోచ్ చానెల్ పనులు నిలిపివేయలేదు. నెమ్మదిగా జరుగుతున్నాయి. ర్యాంప్‌లు, తండ్‌లు అన్నిటిని కూడా తీసివేయిస్తాం. త్వరలోనే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌లపై ఒత్తిడి పెంచాం.

జిల్లాలో ఇల్లు లేని కుటుంబాలు 2.45 లక్షలు

- అర్హులను గుర్తించేందుకు నెలాఖరు నుంచి గ్రామసభలు
- కలెక్టర్ సత్యనారాయణ ఆదేశాలు

కర్నూలు(అగ్రికల్చర్):

గతేడాది జిల్లాలో నిర్వహించిన ప్రజా సాధికార సర్వే ప్రకారం 2,45,103 కుటుంబాలకు పక్కా ఇల్లు లేవని స్పష్టమవుతోందని, వీరిలో అర్హులు, అనర్హులను గుర్తించేందుకు ఈ నెల చివరి నుంచి పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులు, హౌసింగ్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించాలని, ఇందుకు మండల స్థాయిలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఈఓఆర్‌డీలతో మూడు టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ టీంలో హౌసింగ్ సిబ్బంది ఉంటారని, గ్రామ సభల్లో గ్రామాల వారీగా ప్రజాసాధికార సర్వే రిపోర్ట్ ప్రకారం పక్కా ఇల్లు లేని వారి పేర్లను చదవాలన్నారు. ఇందులో అర్హులు, అనర్హులపై గ్రామస్తులు ఇచ్చే సమాచారాన్ని పకడ్బందీగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇదివరకు పక్కా ఇల్లు మంజూరు చేసి ఉంటే ఆ సమాచారాన్ని కూడా తీసుకోవాలన్నారు. గ్రామ సభల ఆధారంగా పక్కా ఇళ్లకు అర్హులైన కుటుంబాలను గుర్తించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు నిర్మిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ కేబీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ కలెక్టర్ రామస్వామి, కర్నూలు ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, డీపీఓ పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలివ్వండి

- షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్‌తో సరిపోలకపోతే నోటీసులు
- జేసీ ప్రసన్న వెంకటేష్

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నికలో చేసిన ఖర్చు వివరాలను ఓట్ల లెక్కింపు తేదీ నుంచి నెల రోజుల్లో సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభ్యర్థులను ఆదేశించారు. మంగళవారం తన చాంబరులో జేసీ విలేకరులో మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారిగా తనకు ఇది మొదటి ఎన్నికని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, విమర్శలు దరిచేరకుండా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు బాగా సహకరించారన్నారు. ఎన్నికల నియమావలి, పెయిడ్ న్యూస్ తదితర వాటిపై నిష్పక్షపాతంగా వ్యవహించామన్నారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్ నిర్వహించారని, ఇందులో అభ్యర్థి చేసిన ప్రతి ఖర్చును నమోదు చేసి ఉంటారన్నారు. వీటికి అభ్యర్థులు చూపించే లెక్కలకు సరిపోలక పోతే నోటీసులు ఇస్తామన్నారు. నిబంధనల ప్రకారం రూ.28 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు. పోలింగ్ సిబ్బందికి రోజుకు టీఏ, డీఏ కింద అదనంగా రూ.300 ఇస్తున్నామని, ఇప్పటికే పీఓ, ఏపీఓలకు అదనపు టీఏ, డీఏ చెల్లించామని, ఇతర పోలింగ్ సిబ్బంది మాత్రం తీసుకోలేదని, వీరు నంద్యాల తహసీల్దారును కలసి అదనపు డీఏ పొందవచ్చని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ఇకపై రెవెన్యూ, పౌరసరఫరాల అంశాలపై దృష్టి సారిస్తామన్నారు.


కలెక్టర్‌ను అభినందిస్తున్న జిల్లా అధికారులు


జేసీని అభినందిస్తున్న అధికారులు

కలెక్టర్, జేసీలకు జిల్లా అధికారుల అభినందనలు

నంద్యాల ఉప ఎన్నికను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌ను.. జేసీ–2 రామస్వామి, ప్రత్యేక కలెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, జెడ్పీ సీఈఓ ఈశ్వర్, సీపీఓ ఆనంద్‌నాయక్, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, డ్వామా పీడీ పుల్లారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి తదితరులు వేరువేరుగా కలసి బొకేలు సమర్పించి అభినందించారు. అదే విధంగా జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌బాబు, కార్యదర్శి గిరికుమార్‌రెడ్డి తదితరులు కలెక్టర్, జేసీలను కలిసి ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు.

సేవలోనే సంతృప్తి

– రాయలసీమ ఐజీ మహ్మద్ ఇక్బాల్


మాట్లాడుతున్న రాయలసీమ ఐజీ మహ్మద్ ఇక్బాల్


కర్నూలు సిటీ: తాను పుట్టిన గడ్డకు సేవ చేయడం ఆనందంగా ఉందని రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం స్థానిక కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన స్వాగతోత్సవ కార్యక్రమానికి రాయలసీమ ఐజీతోపాటు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ తాను పని చేసిన ప్రతి చోట పేద విద్యార్థుల చదువుకు ఎంతో కొంత సాయమందించానన్నారు. ఐజీగా వచ్చిన తరువాత మొదటగా సిల్వర్‌జూబ్లీ కాలేజీతో పాటు, కేవీఆర్ మహిళ డిగ్రీ కాలేజీలను పరిశీలించి ముందుగా విద్యార్థులు స్వచ్ఛమైన వాతావరణంలో చదువుకునే ఏర్పాటు చేయాలని అనుకున్నామన్నారు. ఇందులో భాగంగానే ముందుగా సిల్వర్ జూబ్లీ కాలేజీ ప్రాంగాణాన్ని శుభ్రం చేశామన్నారు. ఆ తరువాత కేవీఆర్ కాలేజీ ఆవరణంలో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తచెదారం తొలగించేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డితో సమన్వయం చేసుకొని ట్రాక్టర్లతో చెత్తను తొలగించామన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కలెక్టర్‌తో సైతం చర్చించామని, త్వరలోనే విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూంలు, అదనపు తరగతి గదులు, బెంచీలు, కూర్చీలు, కాలేజీ ఆవరణంలో లైట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను గైడ్ చేసేలా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి సూచించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్, వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, అధ్యాపకులు ఇందిరాశాంతి పాల్గొన్నారు.

ఆలయాలకు జీఎస్టీ తప్పనిసరి


మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్

కర్నూలు(న్యూసిటీ): ఆలయాల్లో వస్తు సేవల పన్ను(జీఎస్టీ)ను అమలు చేయడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాష్ట్ర పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్ కార్యనిర్వహణాధికారులకు సూచించారు. మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉపకమిషనర్ దేములు, సహాయ కమిషనర్ డి.ఆనంద్ కుమార్, రాష్ట్ర పన్నులు శాఖ సహాయ కమిషనర్ కృష్ణారెడ్డి, డీసీటీఓ రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఏడాదికి ఆలయాలకు రూ.20 లక్షలకు పైగా ఆదాయం వస్తే జీఎస్టీ అమలవుతుందన్నారు. నెలకు గదుల అద్దె రూ.10 వేలు, కల్యాణ మండపాలు రోజుకు రూ.10 వేలు అద్దె దాటితే జీఎస్టీ వసూలు చేయాలన్నారు. ప్రసాదాలు, భూముల గుత్తలపై వచ్చే అద్దెలు, సేవా టిక్కెట్లు, తల వెంట్రుకలు తదితర వాటిపై జీఎస్టీ ప్రభావం ఉండదన్నారు. సదస్సుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు బి.సుధాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, తిరుమల రెడ్డి, కార్యనిర్వహణాధికారులు సత్యనారాయణ, రామాంజనేయులు, దినేష్, సుబ్రహ్మణ్యం నాయుడు, తిమ్మనాయుడు, ప్రసన్న లక్ష్మి, కామేశ్వరి, స్వర్ణముఖి, మురళీకృష్ణ, రవిశేఖర్‌రెడ్డి, ఆదిశేషు నాయుడు పాల్గొన్నారు.

‘సుంకేసుల’ పనులను పరిశీలించిన సీఈ


పనులను పరిశీలిస్తున్న సీఈ నారాయణరెడ్డి, తదితరులు

సుంకేసుల (గూడూరు): సుంకేసుల రిజర్వాయర్‌కు రూ.9 కోట్లతో చేపడుతున్న మరమ్మతుల పనులను నీటిపారుదల శాఖ సీఈ నారాయణరెడ్డి మంగళవారం పరిశీలించారు. 2009లో తుంగభద్ర నదికి వచ్చిన భారీ వరద వల్ల డ్యామ్ దెబ్బతింది. రిజర్వాయర్ గేట్లు, తదితర మరమ్మతుల కోసం ఇటీవల ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రిజర్వాయర్ వద్ద జరుగుతున్న మెకానికల్ పనులను సీఈ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మరో నెలరోజుల్లో పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ అధికారులు సీఈకి వివరించారు. ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్, డీఈఈ జవహార్‌రెడ్డి, ఏఈ శ్రీనివాసరెడ్డి, డ్యాం సిబ్బంది ఉన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయ ప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి–క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

ఆర్టీసీ ఎంక్వైరీ

కర్నూలు	08518 257082
ఆదోని	08512 253935

కొరియర్ సర్వీసులు

ఏఎన్ఎల్ పార్సిల్‌సర్వీస్	257289
సిటీ కొరియర్స్, గాంధీ నగర్	227088
డీటీడీసీ హెడ్ ఆఫీస్, న్యూ బస్టాండ్	258534
ఫస్ట్ ఫ్లైట్ కొరియర్స్, కల్లూరు రోడ్	325211
ప్రొఫెషనల్ కొరియర్స్, హెడ్ ఆఫీస్	257236
సంచార్ కొరియర్స్, హెచ్‌డీసీటీ కాంప్లెక్స్	220917
ది భారత్ కొరియర్స్	99497 61608
ది ఎక్స్‌ప్రెస్ కొరియర్స్, బళ్లారి రోడ్	325441
వీఆర్ఎల్ కొరియర్స్, పార్క్ రోడ్	93463 43959

గ్యాస్ ఏజెన్సీస్

విజయ గ్యాస్(హెచ్.పి.సి)	220483
వెంకటేశ్వర గ్యాస్ (బిపిసి)	221316
నిర్మల గ్యాస్ (బిపిసి)	240667
పద్మావతి గ్యాస్ (హెచ్‌పిసి)	271762
భాగ్యలక్ష్మి గ్యాస్ (బిపిసి)	274099
సదానందీశ్వర గ్యాస్ (బిపిసి)	255316

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్స్ఛేంజ్	252198
కలెక్టరేట్ ఎక్స్ఛేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్స్ఛేంజ్	232198
బి–క్యాంప్ ఎక్స్ఛేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్స్ఛేంజ్	242198
ఎస్ఏపీ క్యాంపు ఎక్స్ఛేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

తపాలా సేవలు

సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ :	289201, 289202
కర్నూలు హెడ్ పోస్టాఫీస్:	289205
బి క్యాంప్ పోస్టాఫీస్:	289234
ఎన్.ఆర్‌పేట పోస్టాఫీస్ :	289220
ఎస్ఏపి క్యాంప్ పోస్టాఫీస్:	289244

మున్సిపల్ సర్వీసులు

కమిషనర్	81062 28899
శానిటేషన్	98499 08474
ఇంజనీరింగ్	98499 08473
టౌన్ ప్లానింగ్	98499 08492
హెల్త్ ఆఫీసర్	98499 08482
వాటర్ సప్లై ఫిర్యాదు (పంప్‌హౌస్)	250107
స్విమ్మింగ్ పూల్(ప్రతి సోమవారం సెలవు)	225419
పురావస్తు ప్రదర్శన శాల (ప్రతిశుక్రవారం సెలవు)	279708

(**సమయం** : ఉ.10.30 నుంచి సా.05.00 వరకు)

ఫంక్షన్ హాల్స్

మెగా సిరి ఫంక్షన్ హాల్, నంద్యాలరోడ్డు, కర్నూలు	9440288849
ఇంపిరియల్ గార్డెన్స్ సుంకేసుల రోడ్, కర్నూలు	9030961373
పరిణయ ఫంక్షన్ హాల్, మౌర్యా ఇన్ కాంప్లెక్స్	224999
బిఎవస్ ఫంక్షన్ హాల్ (ఎసి),ఎస్టీబిసి కాలేజి ఎదురుగా	225601
దేవి ఫంక్షన్ ప్యారడైజ్, నంద్యాల రోడ్డు	271410
ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్	242211, 98493 50562, 94402 25503
కన్యకాపరమేశ్వరీ టెంపుల్, పూలబజార్ దగ్గర	241906, 241900
లక్ష్మి ఫంక్షన్ హాల్, అబ్బాస్ నగర్	92478 97317
లక్ష్మీ వెంకటేష్ ఫంక్షన్ హాల్, బి క్యాంప్	229870
లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్, సుంకేసుల రోడ్	220620
పద్మ శాలి ఫంక్షన్ హాల్, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా,	270530, 233814
రత్న కేశవ కల్యాణ మండపం, కంట్రోల్ రూం దగ్గర,	99081 48225
ఎస్ఎల్ఎన్ గార్డెన్స్, మాసా మసీద్ ఎదురుగాసుంకేసుల రోడ్	93978 90472
శకుంతల కళా మందిర్ (ఫంక్షన్ హాల్), నంద్యాల రోడ్డు,	273444
శ్రీ సంతోషి కల్యాణ సదన్, నందికొట్కూరు రోడ్డు,	275450, 99892 40822
టిటిడి కల్యాణ మండపం, సి క్యాంప్	229735
వెంకట చలపతి కల్యాణ మండపం, షరాఫ్ బజార్	246375, 244287
వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపం, వెంకట రమణ కాలనీ,	251042.
విక్టోరియా ఫంక్షన్ హాల్, క్రిష్ణా నగర్,	230281
శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మండపం, బాలాజీ నగర్	252388
నేషనల్ ఫంక్షన్ హాల్	93940 84259
ఎన్.వీ.ఎస్. కల్యాణమండపం,(రాధాకృష్ణ టాకీస్ పక్కన) నెహ్రూ రోడ్డు, కర్నూలు	99663 58566, 94402 32726
రావూరి గార్డెన్ ఫంక్షన్ హాల్, రాఘువేంద్ర నగర్, కర్నూలు :	98666 98559.
సూర్య మిని కళ్యాణ మండపం, అశోక్ నగర్	254232, 98858 13662
హెవెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్, ఉల్చాల రోడ్, కర్నూలు	9640157177
వీజేఆర్ కన్వెన్షన్ ఎ/సి హాల్,కట్టమంచి రెసిడెన్షియల్ స్కూల్, కర్నూలు.	7095577773
ఏ టూ జెడ్ ఫంక్షన్‌హాల్, స్టాంటన్‌పురం	9177931500
నేహా గార్డెన్ ఫంక్షన్ హాల్, జొహరాపురం రోడ్డు, కర్నూలు	9703366810
వీవీఎస్ ఫంక్షన్‌హాల్,గుత్తిరోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, కర్నూలు	9866252992
కర్నూలు కన్వెన్షన్ సెంటర్,బాలాజీనగర్,స్టాంటన్‌పురం	8919708487

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(బుధవారం) ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అవుట్ పేషెంట్స్ (ఓపీ)కు వైద్యసేవలు అందిస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రంగనాథ్
14	జనరల్ సర్జరీ	శ్రీహరి
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	మాణిక్యరావు
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రామ్‌ప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ)	శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	వెంకటేశ్వర్లు
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరోసర్జరీ	రామాంజులు
26	నెఫ్రాలజి	జిక్కి
24	పల్మనాలజి(ఊపిరితిత్తులు)	శైలజ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 2940	రూ. 4631
పొద్దుతిరుగుడు	రూ. 2298	రూ. 2368
ఆముదం	రూ. 3340	రూ. 4269
వాము	రూ. 3000	రూ. 10118
ఉల్లి	రూ. 630	రూ. 1790
కందులు	రూ. 3270	రూ. 3430

ఫోన్ నం : 257204, 257661

బంగారం ధరలు

కర్నూలు(అగ్రికల్చర్) : బంగారం, వెండి ధరలు మంగళవారం ఈ విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.30,660, 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం 10 గ్రాముల ధర రూ.28,250గా ఉంది. వెండి 10 గ్రాముల ధర రూ.420లుగా, కిలో ధర రూ.41,020గా ఉన్నట్లు జ్యువెలరీ వ్యాపార వర్గాలు తెలిపాయి.

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీఉన్నాయి
రూ.100 గదులు –25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు –10 ఖాళీ ఉన్నాయి



సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం

33.7°/24.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099



జోహరాపురం...
సమస్యలు యథాతథం



కాలనీలో ఆధ్వానంగా ఉన్న డ్రెయినేజీ



రాజీవ్‌నగర్‌లో చెడిపోయిన చేతిపంపు

వార్డు పరిధిలో జనాభా: 15 వేలు
వార్డు పరిధిలో వచ్చే కాలనీలు : రాజీవ్‌నగర్, పెద్దగేరి, కురువ గేరి, తెలుగు గేరి, మూమున్ వాడ, రెడ్డిస్ ఏరియా, హైస్కూలు ఏరియా, మాలగేరి, తప్పెట గేరి, మాలగేరి, స్టాలిన్ నగర్.
అత్యధికంగా ఎస్సీలు, మైనార్టీలు నివసిస్తున్నారు.

కాలనీలో ప్రధాన సమస్యలు
- అధ్వానంగా డ్రెయినేజీలు
- తాగునీటి సమస్య
- కనిపించని చెత్త కుండీలు
- అమలుకు నోచుకోని ఇంటింటా చెత్త సేకరణ

వార్డు వాచ్

జోహరాపురం (కర్నూలు టౌన్):

పేదలు అత్యధికంగా నివసిస్తున్న జోహరాపురంలో సమస్యలు కాలనీవాసులను వేధిస్తున్నాయి. మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని నాయకులు, అధికారులు పదే పదే చెప్పినా.. ఇప్పటికీ అక్కడ పల్లె వాతావరణం కనిపిస్తోంది. చిన్న పాటి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు విమర్శలున్నాయి. మౌలిక సదుపాయాల లేమిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

రాజీవ్ కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా సమాంతర డ్రెయినేజీ వ్యవస్థ (డిస్పోజల్ డ్రెయిన్) లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిల్వ ఉంటోంది. దీనికితోడు వర్షపు నీరు చేరడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోంది. కాలనీలో దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. డోర్ నంబర్ 69/706 డి10 ఉన్న ఏరియాలో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

ఐదురోజులకోసారి నీటి సరఫరా..

రోజు విడిచి రోజు అని తాగునీరు సరఫరా చేస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నా ఇక్కడ అమలు కావడం లేదు. నాలుగైదు రోజులైనా నీటి సరఫరా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారు. గత్యంతరంలేక కాలనీలో అక్కడక్కడ ఉన్న బోరింగ్‌ల మీద ఆధారపడుతున్నారు. డోర్ నంబర్ 69/1–71/1 ఏరియాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.

చెత్త సంగతి సరేసరి..

వార్డు పరిధిలోని అనేక కాలనీలలో చెత్త సేకరణ అధ్వానంగా ఉంది. ఇంటింటా చెత్త సేకరణ అమలు కావడం లేదు. చెత్త కుండీలు లేకపోవడంతో స్థానికులు కేసీ కెనాల్‌లో చెత్త వేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది ఇక్కడ సక్రమంగా పనిచేయకపోవడం వల్లే ఈ సమస్య నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ వ్యవస్థ



ఇక్కడ మురుగునీటి వ్యవస్థ అద్వానంగా ఉంది. మురుగునీరు బయటికి వెళ్లడం లేదు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పుడు వస్తారో తెలియదు. వర్షాకాలంలో మురుగునీటితో ఇబ్బంది పడుతున్నాం.
– విజయ్ స్థానికుడు

బోరింగ్ పనిచేయడం లేదు

మా కాలనీలో (రాజీవ్‌నగర్) మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఐదు రోజులకోసారి కూడా నీరు రావడం లేదు. ఇంటి నెంబర్ 69/213/1 ఎదురుగా బోరింగ్ ఉన్నా పనిచేయడం లేదు. ఆరు నెలల క్రితమే మున్సిపల్ సిబ్బంది చెప్పినా ఇప్పటి వరకు రాలేదు.
–రాణెమ్మ

చెత్త సేకరణ లేదు ;



చెత్త సేకరణ అధ్వానంగా ఉంది. చెత్త కుండీలు లేకపోవడంతో చెత్త ను కేసీ కాలువలో పడేస్తున్నాం. వర్షాకాలం కావడంతో చెత్త ఉన్న ప్రాంతాల్లో కుక్కలు, పందులు సంచరిస్తున్నాయి.
–ఈశ్వరమ్మ

అటోలో నీళ్లు తెచ్చుకుంటున్నాం..



మేము 20 ఏళ్లుగా మూమూన్ వాడలో నివసిస్తున్నాం. ఇక్కడ నిరంతరం నీటి సమస్య ఉంటుంది. వర్షాకాలంలో కూడా నీటి కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. మున్సిపల్ అధికారులకు చెప్పినా నీళ్ల వదలడం లేదు. చేసేదేమి లేక ఆటోలో నీళ్ల తెచ్చుకుంటున్నాం.
–హాజీమియ్య

విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): ఓర్వకల్లు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని శాంతకుమారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ డిమాండ్ చేశారు. మంగళవారం కార్మిక, కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదే ప్రమాదంలో గాయపడిన విద్యార్థినులకు వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగి విద్యార్థిని మృతి చెందిందన్నారు. జాతీయ రహదారిపై కనీసం ఒక్క స్పీడు బ్రేకర్‌ను కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.

రాంబొట్ల దేవాలయంలో మినీ కల్యాణమండపానికి అనుమతి

కర్నూలు(న్యూసిటీ): పాతనగరంలోని కుమ్మరి వీధిలో ఉన్న రాంబొట్ల దేవాలయంలో మినీ కల్యాణ మండపం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 870 సర్క్యులర్‌ను మంగళవారం రాత్రి విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వారి నిధులతో మినీ కల్యాణ మండపాన్ని నిర్మించడానికి అనుమతిచ్చింది.

మరికొన్ని జోన్ వార్తలు ..12వ పేజీలో ▶

విద్యా/ఉద్యోగ సమాచారం

ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు

కర్నూలు(హాస్పిటల్): వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలైనట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖ(సెట్కూరు) సీఈఓ సి. సుధాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో 151 పోస్టుల భర్తీకి www. gailonline.in ద్వారా సెప్టెంబర్ 15 వరకు, ఇంటలిజెన్స్ బ్యూరోలో 1300 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి www. mha.nic.in ద్వారా సెప్టెంబర్ 2వ తేది వరకు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీలో 300 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి www. orientalinsurance. org.in ద్వారా సెప్టెంబర్ 15 వరకు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 3,562 ప్రొబెషనరీ ఆఫీసర్/మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి www.ibps.in ద్వారా సెప్టెంబర్ 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంబంధిత సంస్థల వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 30లోపు ఉండాలని, డిగ్రీ ఆపై విద్యార్హతలతో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీయువకులు అర్హులన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు వయో పరిమితిలో సడలింపు ఉంటుందన్నారు. పోస్టుల వారీగా విద్యార్హత, వయస్సు మొదలైన పూర్తి వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌లలో చూడాలన్నారు.

నేటి నుంచి జాతీయ సెమినార్

కర్నూలు(ఆర్‌యూ): రాయలసీమ యూనివర్సిటీలోని ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నారు. 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్' అనే అంశంపై వక్తలు ప్రసంగిస్తారు. అలాగే పరిశోధనల పత్రాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి అమరావతి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ డి.నారాయణరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఆర్‌యూ వైస్ చాన్సలర్ నరసింహులు, నెల్లూరు వీఎస్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీరయ్య, నల్గొండ ఎంజీ యూనివర్సిటీ నుంచి కె.అల్తాఫ్ హుసేన్, ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ ఆర్.వరప్రసాద్, వరంగల్ ఎన్‌ఐటీ ఆచార్యులు ఆర్‌ఎల్ఎన్ సాయిప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ రవికుమార్‌తో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొంటున్నారు. రెండోరోజు సెమినార్ అనంతరం ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ పుణ్యశేషుడు పదవీ విరమణ సందర్భంగా సత్కార సభ నిర్వహిస్తారు.

సెల్‌ఫోన్ రిపేరీలో ఉచిత శిక్షణ

కర్నూలు (ఓల్డ్‌సిటీ): జిల్లాలోని ఆసక్తి కలిగిన 18 నుంచి 40 ఏళ్లలోపు వారికి సెల్‌ఫోన్ రిపేరీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎం.నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శిక్షణ సమయంలో వసతి, భోజన సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్, రేషన్‌కార్డుతో పాటు నాలుగు ఫొటోలతో కేంద్రీయ విద్యాలయం ముందున్న ధనలక్ష్మినగర్‌లోని సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 90007 10508, 90526 77040 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

శిక్షణ పొందని వారి వివరాలను.. రేపటిలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కర్నూలు సిటీ: విద్యాహక్కుచట్టం –2009 సెక్షన్ 23(2)కి సవరణలను పార్లమెంటు ఆమోదించిందని, దీని ప్రకారం ఏ యాజమాన్యంలోని స్కూల్‌లోనైనా టీచర్లుగా పని చేసేందుకు కచ్చితంగా శిక్షణ పొంది ఉండాలని డీఈఓ తాహెరా సుల్తానా తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంకా శిక్షణ పొందని వారు ఉంటే వారి వివరాలను గురువారంలోపు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. వారు కనీస విద్యార్హత అయిన డీఎల్‌ఈడీని సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలోని దూరవిద్య ద్వారా 2019 మార్చి నాటికి పొందాలని సూచించారు. ఇదే చివరి అవకాశమని స్పష్టం చేశారు. కమిషనర్ నుంచి జాతీయ సార్వత్రిక విద్యాపీఠం వెబ్‌సైట్‌కు వచ్చే నెల 15లోపు వివరాలను అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. మొదటి విడత కోర్సు ఈ ఏడాది అక్టోబర్ మూడు నుంచి ప్రారంభించి వచ్చే ఏడాది జూన్ 18 నాటికి పూర్తవుతుందని తెలిపారు. అలాగే రెండో విడత కోర్సు వచ్చే ఏడాది జూన్ 25 నుంచి 2019 మార్చి 31 వరకు ఉంటుందని వెల్లడించారు.

ట'మాట'లకే పరిమితం



ఆలూరు మండలం పెద్దహోతూరు ప్రాంతంలో వర్షాధారం కింద సాగుచేసిన టమాట

టమాటను అత్యధికంగా పండించడంలో రాష్ట్రంలో మదనపల్లి తర్వాత కర్నూలు జిల్లానే. అందులో ఆలూరులో పంట సాగు విస్తీర్ణం ఎక్కువ. ఈ విషయాన్ని ఆలూరు ప్రాంత రైతులు గర్వంగా చెప్పకుంటుంటారు. అయితే ఏ సంవత్సరం కూడా వారు లాభాలు ఆర్జించిందీ లేదు. అధిక దిగుబడులు వచ్చినప్పుడు గిట్టుబాటు ధర ఉండదు.. ధర ఉన్నప్పుడు దిగుబడి ఉండదు. ఏటా ఇదే పరిస్థితి. ధర లేనప్పుడు రోడ్లపై టమాటాలను పారేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆ సమయంలో పాలకులు, అధికారులు సందర్శించడం.. జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి అంటూ హామీ ఇవ్వడం ఇక్కడ సాధారణమైంది. టమాట రైతును ఆదుకునే వారు కనిపించడం లేదు. - ఆలూరు రూరల్



ఆస్పరి ప్రాంతంలో గతేడాది సెప్టెంబర్ మాసంలో దిగుబడులు ఉన్నప్పటికీ మార్కెట్‌లో ధర లేక కొనుగోలు గాని టమాట (ఫైల్)

- కలగా మారిన టమాట జ్యూస్ ఫ్యాక్టరీ
- ఆచరణ సాధ్యం కాని పాలకుల హామీ
- మార్కెట్ సౌకర్యం లేక నష్టపోతున్న రైతు
- ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం

ఆలూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో ఆరేళ్ల క్రితం ఆస్పరి, ఆలూరు, హొళగుంద, చిప్పగిరి తదితర మండలాల్లో ఖరీఫ్‌లో బోరుబావుల కింద, వర్షాధారం భూముల కింద టమాట సాగు విస్తీర్ణం దాదాపు 35 వేల హెక్టార్లు. అయితే మూడేళ్లుగా కేవలం 10 వేల హెక్టార్లలో కూడా సాగుకాని పరిస్థితి నెలకొంది. కారణం మార్కెట్లలో గిట్టుబాటు ధర లేకపోవడం, దళారులు మార్కెట్‌లో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పంటను సాగుచేసిన రైతులకు పెట్టుబడులు సైతం చేతికందడం లేదు. తప్పని పరిస్థితుల్లో టమాట సాగు స్థానంలో రైతులు ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ తదితర పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ఆస్పరి మండలంలో 20 ఏళ్లుగా దాదాపు 15 వేల హెక్టార్లలో పైగానే సాగు చేసేవారు. ఇప్పుడు ఆ పంట సాగు కేవలం మూడు వేల హెక్టార్లు కూడా దాటని పరిస్థితి ఏర్పడింది. బిల్లేకల్ తదితర ప్రాంతాల్లోని రైతులు వందల ఎకరాల్లో పంటను సాగుచేసుకుంటున్నారు. ఈ ఏడాది మొత్తం ఆలూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో పంట సాగువిస్తీర్ణం వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 6 వేల హెక్టార్లే.

జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం

ఆలూరు వ్యవసాయ సబ్‌డివిజన్ టమాట రైతులను ఆదుకునేందుకు ఆస్పరిని కేంద్రంగా టమాట జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇస్తూనే వస్తున్నాయి. ఇంతవరకు ఆ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎవరూ కృషి చేయడం లేదు. కనీసం ప్రతిపాదనలు లేవు. 30 ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. గిట్టుధర కల్పించేందుకు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ గిడ్డంగులశాఖ అధికారుల ద్వారా పంటలను కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే అలాంటి చర్యలు వ్యవసాయ, రెవెన్యూ, మార్కెట్‌యార్డు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

రూ.30 వేలు నష్టపోయా

గతేడాది మూడు ఎకరాలను కౌలుకు తీసుకొని టమాటను సాగుచేశా. రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టా. పంట చేతికొచ్చే సమయంలో ధర పూర్తిగా పడిపోయింది. 30 కిలోల బాక్సు రూ.40 నుంచి రూ.50 ధర పలికింది. రూ.30 వేలు అప్పు మిగిలిపోయి నష్టపోయా.
–గోపాల్, కౌలురైతు, అరికెర గ్రామం



దిగుబడి ఉన్నప్పుడు ధర ఉండదు



గతేడాది బోరుబావి కింద రెండు ఎకరాల్లో టమాట పంటను సాగుచేశా. పెట్టుబడి రూ.30 వేలకు పెట్టా. చెట్లకు బాగా కాయలు వచ్చి ఆశించిన దిగుబడి వచ్చింది. నాణ్యత కలిగిన టమాటలను మార్కెట్‌కు తీసుకెళ్తే ధర లేదు. దీంతో కాయలను తెంచే కూలీ డబ్బులు కూడా చేతికి రాలేదు. దిగుబడి తగ్గినప్పుడు ధర పలికింది. ఇలా ఏటా ఏదోరకంగా నష్టపోతున్నాం. అందుకే ఈ ఏడాది ఎకరా బోరుబావి కింద పంటను వేశా. **–సుంకప్ప, అటికెలగుండు రైతు**

రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం



ఆలూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో ఏటా టమాట పంటను సాగుచేసి ఏదోరకంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. ఈ ఏడాది అయినా టమాట పంటను సాగుచేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. పంటసాగు విస్తీర్ణం పెరిగేలా సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఆలూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో టమా సాగు కనుమరుగయ్యే ప్రమాదం నెలకొంది.
–గిడ్డయ్య, ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి

క్లస్టర్ల పెంపునకు ప్రతిపాదనలు పంపండి

- గ్రామాల్లో అంటురోగాలు ప్రబలకుండా చర్యలు
- ఈఓఆర్‌డీలకు డీపీఓ పార్వతీ ఆదేశం

కర్నూలు(అర్బన్): జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని జిల్లా పంచాయతీ అధికారిణి పార్వతీ చెప్పారు. మంగళవారం స్థానిక డీపీఓ కార్యాలయ సమావేశ భవనంలో జిల్లాలోని ఈఓఆర్‌డీలతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 889 గ్రామ పంచాయతీలకు గాను 570 క్లస్టర్లు ఉన్నాయని, ఇటీవలే పీఆర్ కమిషనర్ క్లస్టర్ల పెంపునకు సంబంధించి సవరించిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. 5 వేల జనాభా ఉంటే ఏ గ్రేడ్, 4 వేల జనాభా ఉంటే బీ గ్రేడ్, 3 వేల జనాభా ఉంటే సీ గ్రేడ్‌గా పరిగణించడం జరుగుతుందన్నారు. ఒకవేళ రెండు గ్రామ పంచాయతీలు పక్కపక్కనే ఉండి రెండు గ్రామ పంచాయతీల్లో 4 వేల జనాభా ఉంటే కూడా బీ గ్రేడ్‌గా గుర్తిస్తారన్నారు.

అంటురోగాలు ప్రబలకుండా చర్యలు

వానలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో అంటురోగాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈఓఆర్‌డీలకు డీపీఓ ఆదేశించారు. కుంటలు, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు విస్తరించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లోని మురికి కాలువలను వెంటనే శుభ్రం చేయాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కర్నూలు, ఆదోని డివిజన్ల పంచాయతీ అధికారులు విజయకుమార్, హెచ్ వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీలో డిపాజిట్ సేకరణ మాసోత్సవం



మాట్లాడుతున్న రామసుబ్బారావు

- **సేవింగ్ ఖాతాలపై 4 శాతం వడ్డీ యథాతథం**
- **కొత్తగా మొబైల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ సేవలు**
- **ఆర్‌ఎం రామసుబ్బారావు**

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): సెప్టెంబర్‌ను ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు డిపాజిట్ల సేకరణ మాసోత్సవంగా పాటించనున్నట్లు ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ రామసుబ్బారావు తెలిపారు. సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు తమ బ్యాంకు సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు అకౌంట్లు లేని వారిని కలసి నూతన ఖాతాలు తెరుచుకునేలా చర్యలు తీసుకుంటారన్నారు. అకౌంట్లు ఉన్న వారి నుంచి డిపాజిట్లు సేకరిస్తారని చెప్పారు. ఖాతాదారులు నిల్వ చేసుకున్న రుణాలపై ఏ ప్రభుత్వ రంగ బ్యాంకు ఇవ్వని విధంగా సేవింగ్ ఖాతాలపై 4 శాతం వడ్డీని యథాతథంగా అమలు చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2016–17 ఆర్థిక సంవత్సరానికి డిపాజిట్ల సేకరణ కార్యక్రమానికి కర్నూలు రీజినల్ కార్యాలయంలో పరిధిలో 1550 కోట్లు లక్ష్యంగా కాగా, ఇప్పటి వరకు రూ. 1460 కోట్లు వచ్చాయన్నారు. మిగిలిన రూ.90 కోట్లను సెప్టెంబర్ ఆఖరు నాటికి సేకరిస్తామన్నారు. మొబైల్ బ్యాంకింగ్, ఈ కామర్స్ ఆధునాతన సౌకర్యాలను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. సేవింగ్ ఖాతాలలో నెలలో సరాసరి కనీస మొత్తం లక్ష రూపాయులు, కరెంట్ ఖాతాలలో కనీస మొత్తం రూ.50 వేలు ఉంటే వారికి ఉచితంగా ఓబీసీ, డీడీ, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. నూతనంగా మరో ఐదు ఏటీఎంలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు.

పని కావాలంటే.. పైసలివ్వాల్సిందే!

కర్నూలు (అగ్రికల్చర్):

ధ్రువపత్రాల జారీలో జాప్యం, దళారుల ప్రమేయాన్ని నివారించడానికి ప్రభుత్వం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎటువంటి ధ్రువపత్రం కావాలన్నా వాటిలో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. నిర్ణీత గడువులోపు వాటి నుంచే పొంద వచ్చు. కానీ ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. మీసేవ కేంద్రాల్లో అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినా.. సంబంధిత కార్యాలయానికి వెళ్లి మాన్యువల్‌గా కూడా ఇవ్వాల్సి వస్తోంది. అలాగే సిబ్బందికి ముడుపులు ముట్టచెబితేనే సర్టిఫికెట్ నిర్ణీత గడువులో వస్తుంది. లేకపోతే మీసేవ కేంద్రంలో ఎన్నిసార్లు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసినా ఫలితం ఉండదు. ఏదో ఒక కారణంతో తిరస్కరించడం పరిపాటిగా మారింది. దీనివల్ల రైతులు, విద్యార్థులు, ఇతర అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు చెందిన ధ్రువపత్రాలను మీసేవ కేంద్రాల ద్వారా పొందడం అంత సులభం కాదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటు మీసేవ కేంద్రాల్లోనూ అధిక రేట్లతో దోపిడీ చేస్తున్నారనే విమర్శలున్నాయి. దీనికి తోడు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్ నుంచి అన్ని స్థాయిల్లో చేయి తడిపితేనే మీసేవలో చేసుకున్న దరఖాస్తుకు అమోదం లభిస్తుంది. లేకపోతే మీసేవ కేంద్రంలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఎటువంటి ఉపయోగమూ ఉండదు.



ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ పొందడం గగనమే...

ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ పొందడం అతి కష్టంగా మారింది. కుటుంబ యజమాని మరణించినప్పుడు ఆయన భార్యకు వారసత్వం (ఫ్యామిలీ మెంబర్) సర్టిఫికెట్ అవసరమవుతుంది. అది ఉంటేనే బీమా, ఇతరత్రా ప్రయోజనాలు లభిస్తాయి. దీని కోసం మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు, నోటరీ అఫిడవిట్ తదితర అన్ని డాక్యుమెంట్లతో మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో ఆమోదించాలి. కానీ వీటిని పట్టించుకునే దిక్కే లేదు. తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి వీఆర్ఓతో సహా అన్ని స్థాయిల వారికి ముడుపులు ఇచ్చుకుంటేనే దరఖాస్తుకు ఆమోదం లభిస్తుంది. ఎంతలేదన్నా కనీసం రూ.3 వేలు సమర్పించుకోవాల్సి వస్తోందని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

రెవెన్యూలో అడ్డగోలు వసూళ్లు

మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖకు చెందిన సేవలే ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలో మీసేవ కేంద్రాలు 400లకు పైగా ఉన్నాయి. వీటి ద్వారా ఒక్క రెవెన్యూ శాఖకు చెందినవే 70 వరకు సేవలు అందిస్తున్నారు. మ్యూటేషన్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఈ–పాసు పుస్తకం తదితర వాటి కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు తగిన డాక్యుమెంట్లు సమర్పించాలి. వీటిని స్కాన్ చేసి సంబంధిత తహసీల్దారు కార్యాలయానికి ఆన్‌లైన్‌లో పంపుతారు. తహసీల్దారు వాటిని డౌన్‌లోడ్ చేసుకొని వీఆర్‌ఓ, ఆర్‌ఐ ద్వారా విచారణ జరిపించాలి. అన్నీ సక్రమంగా ఉంటే నిర్ణీత గడువులోపు ఆమోదించి డిజిటల్ సిగ్నేచర్ ద్వారా సర్టిఫికెట్ జారీ చేయాలి. ఏ మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తును అప్‌లోడ్ చేయించారో అదే సెంటరు నుంచి సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. కానీ ఇది జిల్లాలోని ఏ మండలంలోనూ సక్రమంగా అమలు కావడం లేదు. మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని పని అయిపోయిందనుకుంటే ఎప్పటికీ సర్టిఫికెట్ రాదు. ఈ విషయాన్ని తహసీల్దార్లే పరోక్షంగా చెబుతున్నారు. మీసేవలో దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని మాన్యువల్‌గానూ ఇచ్చి మామూళ్లు ముట్టజెబితేనే దరఖాస్తుకు ఆమోదం అభిస్తుంది. లేకపోతే ఎటువంటి దరఖాస్తు అయినా తిరస్కరణ తప్పదు. ఇలా తిరస్కరణకు గురవుతున్న దరఖాస్తులు అన్ని మండలాల్లో భారీగానే ఉన్నాయి.

మ్యూటేషన్ కోసమూ ఇబ్బందులే

మీసేవ కేంద్రాల్లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేక వేలాది మంది అల్లాడుతున్నారు. భూములు కొనుగోలు చేసినప్పుడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిష్టర్ చేసిన తర్వాత రెవెన్యూ రికార్డులు, వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. దీన్నే మ్యూటేషన్‌గా వ్యవహరిస్తారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు కూడా మీసేవ ద్వారానే చేయాలి. అయితే.. తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లి ముడుపులు ఇచ్చుకున్న వారి మ్యూటేషన్‌లు మాత్రమే చేస్తున్నారు. మిగిలిన వాటిని తిరస్కరిస్తున్నారు. ఇప్పటి వరకు మీసేవ కేంద్రాల ద్వారా 1,32,348 దరఖాస్తులను మ్యూటేషన్‌ల కోసం సమర్పించారు. 84,040 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారు. దాదాపు 40వేల దరఖాస్తులను తిరస్కరించారు. వీటికి మామూళ్లు ముట్టకపోవడం వల్లనే తిరస్కరణకు గురయినట్లు తెలుస్తోంది. మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి మృతి

డోన్ నియోజకవర్గంలో జరిగిన వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. డోన్ మండలం మల్లెంపల్లెలో చెట్టుమీద నుంచి పడి ఒకరు, ప్యాపిలి మండలం గార్లదిన్నె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరొకరు, డోన్‌లో పాతమిద్దె కూలి ఇంకొకరు మృతి చెందారు.

పాతమిద్దె కూలి..


మిద్దె కూలి మృతిచెందిన రంగాచారి

డోన్ టౌన్: పట్టణంలోని చిగురుమానుపేటలో మంగళవారం పాతమిద్దె కూలి ఓ వృద్ధుడు మృతి చెందాడు. చనుగొండ్ల గ్రామానికి చెందిన రంగాచారి(80) తన ఇద్దరు కుమారులు బతుకు తెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లడంతో పట్టణంలోని చిగురుమాను పేటలోని తన పాతమిద్దెలో భార్య లీలావతమ్మతో కలిసి ఉంటున్నాడు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మిద్దె బాగా నానింది. మధ్యాహ్నం మిద్దె పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇంట్లో ఉన్న రంగాచారిపై మట్టిపెల్లలు పడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. డోన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. రెవెన్యూ అధికారులు కృష్ణమూర్తి , వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు.

చెట్టుపై నుంచి జారిపడి..

డోన్ మండలం మల్లెంపల్లెలో మంగళవారం చెట్టుమీది నుంచి పడి నడిపి సుంకన్న (50) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. తన మేకలకు చెట్టు ఆకులను కోసేందుకు సుంకన్న చెట్టుపైకి ఎక్కి ప్రమాదవశాత్తు జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సుంకన్నకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో..


మృతి చెందిన మాలవాసు

గార్లదిన్నె(ప్యాపిలి): గార్లదిన్నె సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరోవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన మాల వాసు (37), బేతంచెర్లకు చెందిన మురళీక్రిష్ణ స్థానిక ప్రియా సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డులుగా పని చేసేవారు. రోజులాగే విధులు ముగించుకుని ఇద్దరూ కలసి బైక్‌లో వారి గ్రామాలకు బయలుదేరారు. గార్లదిన్నె సమీపంలో బ్రిడ్జి వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి బ్రిడ్జి పై నుంచి కిందికు పడింది. దీంతో మాల వాసు అక్కడికక్కడే మృతి చెందగా మురళీ క్రిష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతడిని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పట్టపగలు భారీ చోరీ

రెండిళ్లలో 83 తులాల బంగారం, రూ.1.15 లక్షల నగదు అపహరణ


కోటేశ్వరరావు ఇంట్లో తలుపులు తెరిచి ఉన్న బీరువాలు

కర్నూలు: నగరంలోని రామచంద్రనగర్, కృష్ణానగర్‌లో దొంగలు పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. పాల వ్యాపారి కోటేశ్వరరావు రామచంద్ర నగర్‌లో నివాసముంటున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాడు. ఆయన భార్య కూడా బంధువుల ఇంటికి వెళ్లింది. ఇది గమనించిన దొంగలు ఇంటికి వేసిన తాళం కప్పును ధ్వంసం గదిలోకి వెళ్లి బీరువాను బద్దలుకొట్టి అందులో ఉన్న 80 తులాల బంగారు ఆభరణాలు, కిలో వెండి, రూ.లక్ష నగదు ఎత్తుకెళ్లారు. కోటేశ్వరరావు మధ్యాహ్నం ఇంటికి చేరుకునే సరికి తలుపులు తెరచి ఉన్నాయి. గదిలోకి వెళ్లిచూడగా సామాన్లన్నీ చిందరవందరగా పడి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు.

కృష్ణానగర్‌లో.. శరీన్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పని చేస్తున్న వాణి కృష్ణానగర్‌లోని పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద నివాసముంటోంది. ఉదయం ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లింది. ఇదే అదనుగా భావించిన దొంగలు తాళాలు బద్దలుకొట్టి ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారు నగలు, రూ.15 వేలు నగదుతో ఉడాయించారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరచి ఉండటంతో అనుమానం వచ్చి గదిలోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించింది. కర్నూలు డీఎస్పీ రమణమూర్తి, నాల్గవ పట్టణ సీఐ నాగరాజారావు ఆయా ఇళ్లకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. దొంగలను పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజారావు తెలిపారు.

కనీస వేతనాలివ్వండి

డీఆర్‌ఎంకు రైల్వే కార్మికుల వినతి


డీఆర్‌ఎంను కలిసి సమస్య చెబుతున్న రైల్వే కార్మికులు

కర్నూలు (రాజ్‌విహార్): కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు మంజూరు చేయాలని రైల్వే సఫాయి, స్వీపర్స్ కార్మికుల సంఘం అధ్యక్షుడు వైవీ రమణ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ పరిశీలనకు వచ్చిన డీఆర్‌ఎం అరుణ్‌కుమార్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు స్టేషన్ పరిశుభ్రత, ఎస్కలేటర్, క్లీనింగ్, సఫాయి తదితర పనులు చేసినా తగిన వేతనాలు లేవని చెప్పారు. వీరికి నెలకు రూ.9334 ఇవ్వాలని కోరారు. డీఆర్‌ఎంను కలిసిన వారిలో ఆ సంఘం నాయకులు ఎంవీ నారాయణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారికి గాయాలు


ప్రమాదానికి కారణమైన మినీ అంబులెన్స్

ఆళ్లగడ్డ రూరల్: నల్లగట్ల గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ రామయ్య వివరాల మేరకు నల్లగట్ల గ్రామం మందలూరి కాలనీకి చెందిన షేక్ హుసేన్‌వలీ, తన ఏడేళ్ల కూతురు షేక్ హసీనాతో కలిసి పాలు తేవడానికి జాతీయ రహదారిపైకి వచ్చాడు. నంద్యాల నుంచి ఆళ్లగడ్డకు వెళ్తున్న మినీ అంబులెన్స్ అతివేగంగా వచ్చి హసీనాను ఢీ కొట్టింది. దీంతో ఆమె తల, ఎడమ కాలుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా కర్నూలుకు రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆమె కోమాలో ఉంది. హుసేన్‌వలీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంబులెన్స్‌ను ఛేజ్ చేసిన పోలీసులు

హసీనాను ఢీకొట్టిన అనంతరం డ్రైవర్ అంబులెన్స్‌ను ఆపకుండా వేగంగా వెళ్లిపోయాడు. వెంటనే స్థానికులు ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలిపారు. స్పందించిన పోలీసులు అంబులెన్స్‌ను వెంబడించగా చాగలమర్రి సమీపంలో డ్రైవర్ వాహనం నిలబెట్టి పారిపోయాడు.

వ్యక్తి ఆత్మహత్య


వెంకటసుబ్బయ్య మృతదేహం

బనగానపల్లె రూరల్: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి జంబులదిన్నెలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ రాకేష్ వివరాల మేరకు.. గ్రామానికి చెందిన జిల్లెల్ల వెంకటసుబ్బయ్య, లక్ష్మీదేవి దంపతులు కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తుండేవారు. కొంతకాలంగా వెంకటసుబ్బయ్య మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవాడు. వ్యసనం మానుకోలేక మనస్థాపంతో సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేనిసమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మట్టి వినాయకుడితో నంద్యాల ఏకలవ్య నగర్‌కు చెందిన ఉదయ కిరణ్, హేమంత్, మోహన్, వేణు, సాయి ఈశ్వర్

మట్టి వినాయకుడికి జేజేలు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తాయని హెచ్చరిస్తూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ప్రకృతి ప్రేమికులు ఏటా పిలుపునిస్తున్నారు. అయినా భక్తుల్లో పూర్తి స్థాయిలో చైతన్యం లేకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఈ క్రమంలో 'సాక్షి' కూడా ఉద్యమంలో భాగస్వామవుతూ 'సెల్ఫీ గణేశా'కు పిలుపునిచ్చింది. చాలా మంది భక్తులు మట్టి వినాయకులతో జ్ఞాపకంగా తీసుకున్న సెల్ఫీలను సాక్షికి పంపారు. వాటిలో కొన్ని ఇలా..

- కర్నూలు (రాజ్‌విహార్)


జి. భవాని, ఎమ్మిగనూరు


కృష్ణ, ఎమ్మిగనూరు


ఉదయ్ సోదరులు, కర్నూలు


నిఖిల్, బాలాజీ నగర్, కర్నూలు


లవణ్, హరి, సాత్విక్..
నూనెపల్లె, నంద్యాల


పవన్ కుమార్,
జీరంగిపేట, ఆదోని


ఎమ్మిగనూరు ముగతిపేటలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడితో భక్తబృందం


ఆదోని.. లడ్డు ప్రసాదంతో పట్టణ ప్రముఖులు


ఆళ్లగడ్డ.. గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవంలో కళాకారుల ప్రదర్శన


కోసిగిలో భక్తుల ఆనందోత్సవాలు


ముచ్చుమర్రి పుష్కర ఘాట్‌లో గణేష్ నిమజ్జనం


మహానందిలో.. నృత్యం చేస్తున్న కళాకారులు


మహానంది క్షేత్రం మీదుగా నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు

పార్వతీ తనయా.. వెళ్లి రావయ్యా అంటూ బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. భారీ ఊరేగింపులు.. డప్పుల హోరులు.. భక్తుల నృత్యాలు.. కాషాయ జెండా రెపరెపలు.. రంగుల్లో తడిసి ముద్దైన భక్తుల కేరింతలతో వినాయక నిమజ్జనోత్సవాలు అంబరాన్ని తాకుతున్నాయి. వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన గణపతి విగ్రహాలను ఐదో రోజు మంగళవారం కొన్ని ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. ఆదోనిలో భక్త జనుల ఆనందోత్సహాల మధ్య నిమజ్జనం రాత్రి వరకు సాగింది. సమీపంలోని ఎల్లెల్సీ కాల్వలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పట్టణంలో నెలకొల్పిన దాదాపు 400 విగ్రహాలను నిమజ్జనం చేశారు. నందికొట్కూరు, నంద్యాల, కోసిగి తదితర ప్రాంతాల్లో జై గణేశా.. బైబై గణేశా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.


నంద్యాలలో.. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



బై


ఆళ్లగడ్డలో.. వినాయకుడి విగ్రహా


నంద్యాలలో.. నృత్యం చేస్తున్న క



ందికొట్కూరు.. ఊరేగింపులో చిన్నారుల సందడి



కోసిగి మండలం కామన్‌దొడ్డిలో ఉట్టి కొడుతున్న భక్తుడు



నందికొట్కూరులో.. వినాయక విగ్రహాల ఊరేగింపును తిలకిస్తున్న భక్తులు



ఆదోనిలో నిమజ్జన దృశ్యం



పోలకల్‌లో ప్రసాదాలను వేలం వేస్తున్న నిర్వాహకులు



పోలకల్‌లో ఆకట్టుకున్న కళాకారుల వినూత్న వేషధారణ

ై గణేశా!



ఆదోనిలో.. భక్తజనసందోహం మధ్య సాగుతున్న వినాయకుడి శోభాయాత్ర



ల ఊరేగింపు



నంద్యాల చెరువు కట్టపై పార్వతీదేవి, వినాయకుడి విగ్రహాలు



ువకుడు



మహానందిలో.. భక్తుల ఆనందహేల



సున్నిపెంటలో.. బొజ్జగణపయ్యల ఊరేగింపు

మహా ప్రసాదం

నంద్యాలవ్యవసాయం: బొజ్జగణపయ్య వద్ద ప్రసాదంగా ఉంచిన లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతున్నారు. మంగళవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలంలో భక్తులు పాల్గొని కైవసం చేసుకున్నారు. నంద్యాల పట్టణంలోని సంఘపేటలో వినాయక స్వామి 13కేజీల లడ్డును వేలం వేయగా రైతు వెంకటసుబ్బయ్య రూ.28వేలకు పాట పాడి దక్కించుకున్నాడు.

తుగ్గలి : తుగ్గలి ఆంజినేయస్వామి ఆలయం వద్ద ప్రతిష్టించిన స్వామి వారి లడ్డూకు నిర్వహించిన వేలం పాటలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు బోడబండ సాలప్ప రూ.41వేలకు పాడి దక్కించుకున్నారు. కొండయ్య బజారు వద్ద వేలం పాటలో జి.ప్రభాకర్ రూ.1.03 లక్షలు, మరోచోట గట్టు రామాంజిని రూ.43 వేలు, చించారప్ప రూ.35 వేలకు దక్కించుకున్నారు. లడ్డు దక్కించున్న వారిని గ్రామంలో ఊరేగించారు.



నంద్యాలలో స్వామి ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న వెంకటసుబ్బయ్య, తదితరులు



తుగ్గలిలో స్వామి వారి లడ్డును దక్కించుకున్న సాలప్పను అభినందిస్తున్న భక్తులు

మిలీనియం మార్చ్‌కు తరలుదాం

• ఏపీ జేఏసీ, సీపీఎస్ నేతల పిలుపు



పోస్టర్‌లను విడుదల చేస్తున్న సీపీఎస్ నేతలు

కర్నూలు(అగ్రికల్చర్): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 1న విజయవాడలో నిర్వహించే మిలీనియం మర్చ్‌కు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలాలని ఏపీ జేఏసీ అమరావతి, సీపీఎస్ ఉద్యోగుల సంఘం నేతలు పిలుపు నిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఏపీజేఏసీ అమరావతి నేతలు నాగరమణయ్య, రాజశేఖర్‌బాబు, గిరికుమార్‌రెడ్డి, నాగమణి, సీపీఎస్ ఉపాధ్యక్షుడు రామానాయుడు తదితరులు మాట్లాడారు. మిలీనియం మార్చ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీ సాయంత్రానికి సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రామనాయుడు సెల్ నెంబరు 97014 33946 ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. 31వ తేదీ రాత్రి ప్రత్యేక వాహనాల్లో విజయవాడ బయలుదేరుతామని వివరించారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవడానికి ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రభాకర్, బుద్ధకవి, కేవై కృష్ణ, గిడ్డయ్య, బి.రాముడు, మౌలీబాషా తదితరులు పాల్గొన్నారు.

రైతుకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలి

• ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ డిమాండ్

కల్లూరు (రూరల్): 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఆర్ భవన్‌లో రైతు సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు గన్నవరంలో చేపట్టబోయే రైతుల ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేసి రైతుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. బీజేపీ, టీడీపీ ప్రభుత్వాల పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారానికై సెప్టెంబర్ 1వ తేదీన సంతకాలు సేకరించి 7వ తేదీన గన్నవరంలో రైతు సాధికారిక సంస్థ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

'బాలల హక్కుల కమిషన్' సభ్యురాలిగా రాజేశ్వరమ్మ



ఎరుకల రాజేశ్వరమ్మ

నంద్యాలవిద్య: కర్నూలు జిల్లా నంద్యాల స్టార్ సొసైటీ అధ్యక్షురాలు ఎరుకల రాజేశ్వరమ్మ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఆగస్టు 3న సచివాలయంలోని మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర శిశు సంక్షేమశాఖ స్పెషల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక ప్రకియలో రాష్ట్రం లోని 13 జిల్లాల నుంచి 55 మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ఎరుకల రాజేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా నుంచి తనను ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, వీధిబాలలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, అనాథ పిల్లల సంరక్షణ కోసం చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి తనను ఎంపిక చేశారని వివరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని రాష్ట్ర శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో తాను బాధ్యతలు చేపట్టానని ఎరుకల రాజేశ్వరమ్మ పేర్కొన్నారు.

మోదీ పాలనా తీరుపై 31న సదస్సు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడేళ్ల పాలనా తీరుపై ఈ నెల 31న నగరంలోని లలిత కళా సమితిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి గౌస్ దేశాయ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్, జిల్లా కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి జి.రామకృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. నరేంద్రమోదీ, చంద్రబాబు మూడేళ్ల పాలనలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.

జొన్న సాగుకు అనుకూలం

• తెగుళ్లు, పురుగుల బెడద నుంచి కాపాడుకోవాలి
• సకాలంలో సస్యరక్షణ చేపట్టాలి
• ఏఓ వెంకటేశ్వరరెడ్డి



జిల్లాలో ఇటీవల కురుస్తున్న వర్షాలు జొన్న సాగుకు అన్ని విధాలా అనుకూలమని సెప్టెంబర్ మొదటివారం నుంచి విత్తనం వేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వరరెడ్డి (8886613117)రైతులకు సూచించారు. జొన్న సాగు, చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను ఆయన వివరించారు. -కోవెలకుంట్ల

పాడి-పంట

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 1.4 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్, రెండు గ్రాముల కార్బండిజమ్ మందులను కలిపి విత్తనశుద్ధి చేయడంవల్ల మొవ్వ చంపే ఈగ బారి నుంచి రక్షించుకోవచ్చు. లేదా కిలో విత్తనానికి మూడు గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ అనే మందును కలిపి విత్తనశుద్ధి చేయాలి. వరుసల మధ్య 45 సెం.మీ, మొక్కల మధ్య 12–15 సెంమీ దూరంలో విత్తుకోవాలి. ఎకరాకు 58వేల నుంచి 72 వేల మొక్కలుండేలా విత్తుకోవాలి.

ఎరువులు: నీటిపారుదల పంటకు ఎకరాకు 32–40 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పోటాష్, వర్షధార పంటకు 24–32 కిలోల నత్రజని,16 కిలోల భాస్వరం, 12కిలోల పోటాష్ ఇచ్చే ఎరువులను వేసుకోవాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా విత్తేటప్పుడు, 30 రోజుల పైరు దశ (మోకాటి ఎత్తుపై రుదశ)లో వేయాలి.

వర్షాపాతం గల నేలలకు ఎరువులు: ఎకరాకు 16కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పోటాష్ ఎరువులు విత్తే సమయంలో ఆఖరి దుక్కిలో వేయాలి. మిగతా సగం 16 కిలోల నత్రజని ఎరువును విత్తిన 30–35 రోజులలోపు భూమిలో తేమ ఉన్నప్పుడు పైపాటుగా వేయాలి.

నీటియాజమాన్యం: పంట పూత, గింజ పాలుపోసుకునే దశలో నీరు తప్పక కట్టాలి. తేలిక నేలల్లో వారానికొకసారి, నల్లరేగడి నేలల్లో 15 రోజులకొకసారి నీటి తడి ఇవ్వాలి. ఖరీఫ్‌లో జొన్న పంటతోపాటు కందిపంటను 2:1 నిష్పత్తిలో అంతరపంటగా వేసుకోవచ్చు.

కలుపునివారణ: విత్తనం వేసిన 48 గంటలు పొలంలో తేమ ఉన్నప్పుడే అట్రజిన్ అనే కలుపు మందును ఎకరాకు 800 గ్రాముల చొప్పున పిచికారి చేస్తే 20–25 రోజుల వరకు కలుపు ఉధృతిని నివారించుకోవచ్చు. విత్తిన 15–20 రోజుల తర్వాత 250 లీటర్ల నీటిలో 2,4 డి సోడియం 80శాతం పొడిమందును ఎకరాకు 7.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి.

సస్యరక్షణ: విత్తనం వేసిన 30 రోజుల్లోపు మొవ్వచంపుఈగ ఆశిస్తుంది. ఈ పురుగు ఆశించిన మొక్కల్లో ఉండే మొవ్వ ఎండిపోయి చనిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి 2ఎంఎల్ క్లోరిపైరిఫాస్ అనే మందును మొక్క మొలిచిన 7,14, 21రోజుల్లో పిచికారి చేయాలి.

కాండం తొలుచుపురుగు: ఈ పురుగు పైరు 30 రోజుల తర్వాత నుంచి పంట కోసే వరకు ఆశిస్తుంది. పారదర్శకమైన మచ్చలు, గుండ్రని వరుస రంధ్రాలు ఆకులపై అడ్డంగా ఏర్పడతాయి. దీని నివారణకు విత్తిన 35– 40 రోజులలోపు ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు కాండం సుడుల్లో వేయాలి.

గింజబూజు తెగులు: గింజలపై బూజు లక్షణాలు వర్షాకాలంలో అధికంగా కన్పిస్తాయి. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కాప్టాన్, 2 గ్రాముల ఆరిమోఫంజిన్ లేదా 1 గ్రాము కార్బండిజమ్ అనే మందును కలిపి గింజ ఏర్పడే దశలో ఒకసారి, గింజ గట్టిపడే దశలో మరోసారి పిచికారి చేయాలి.

బంకకారు తెగులు: మొక్కలు పుష్పించే దశలో ఆకాశం మేఘావృతమై చల్లని తేమతో కూడిన వాతావరణం ఈ తెగులు వ్యాప్తికి అనుకూలం. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల మాంకోజెబ్ 1 గ్రాము బన్‌లెట్ లేదా 1 గ్రాము కార్బండిజమ్ లేదా 1 ఎంఎల్ ప్రాపికనజోల్ అనే మందును వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

పంటకోత, నూర్పిడి: జొన్న కంకి కింద వరుసల్లో ఉన్న గింజలు ఆకుపచ్చరంగు నుంచి తెల్లగా మారి గింజలో ఉన్న పాలు ఎండిపోయి పిండిగా మారినప్పుడు గింజ కింది భాగంలో నల్లటి చార ఏర్పడిన తర్వాత పంట కోయాలి. గింజలను ఎక్కువకాలం (సుమారు 6 నెలల వరకు) నిల్వ ఉంచడానికిగాను ముందుగా పండిన పంట గింజలను నల్లటి పాలిథీన్ పరదాపై పలుచగా పరిచి నాలుగు అంచులను గాలి సోకకుండా మూసివేయాలి. ఈ విధంగా కనీసం నాలుగు గంటలపాటు ఎండలో ఆరబెట్టాలి. ఆ తర్వాత గింజలను గాలిచేరని లోహపు డబ్బాల్లో లేదా గాదెల్లో నిల్వ చేయాలి. ఇలా చేయడం వల్ల గింజల్లో పురుగు చేరకుండా ఉంటుంది.

అమరావతిని ప్రజా రాజధానిగా నిర్మించాలి

• ఎంబీ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మురళీకృష్ణ
• బాబు గారి ఊహా నగరం పుస్తక పరిచయం



సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్వర్గధామంగా నిర్మిస్తున్నారని, ప్రజా రాజధానిగా రూపకల్పన చేయాలని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం కేకే భవన్‌లో ప్రజాశక్తి బుక్ హౌస్ ప్రచురించిన 'బాబు గారి ఊహా నగరం' పుస్తక పరిచయ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజధానిలో జరుగుతున్న ల్యాండ్ పూలింగ్‌తో అక్కడి రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలుదారుల స్థితిగతులు ఏవిధంగా మారాయో పుస్తక రచయితలు వకులాభరణం వంశీ, పురేంద్ర ప్రసాద్ స్పష్టంగా వివరించారన్నారు. రాజాధానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయం అందించకపోవడంతో రైతు భూములే పెట్టుబడిగా విదేశీ కంపెనీలకు అప్పగిస్తున్నారని, దీని వలన అక్కడ పేదలు నివసించే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నగరంలో ఉత్పత్తితో కాకుండా పర్యాటకంగా అభివృద్ధి పరచాలనుకుంటున్నారని, దాని ద్వారా ఉద్యోగ కల్పన తక్కువగా ఉంటుందన్నారు. రాజధాని భూముల సేకరణలో 2013 చట్టాన్ని తుంగలోకి తొక్కి ల్యాండ్ పూలింగ్ ద్వారా పేదల ఆస్తులను పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టే దోపిడీ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోందని వివరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్ హౌస్ సుజాత, పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కాలువ గట్టుపై ఏర్పడిన గుంతను పూడ్చేందుకు మట్టి వేస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

పగిడ్యాల: తుఫాన్ ప్రభావం వలన ఆంజనేయనగర్ సమీపంలోని కేసీ కాలువ గట్టుపై 90 స్లూయిస్ వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ప్రమాదాన్ని గుర్తించిన 'సాక్షి' సోమవారం 'ప్రమాదకరంగా కేసీ కాలువ గట్టు' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన నీటిపారుదల శాఖ అధికారులు గుంతను పూడ్చి ట్రాక్టర్‌ల ద్వారా మట్టి వేయించి జేసీబీతో చదును చేయించే చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జేసీబీతో మట్టిని చదును చేయిస్తున్న దృశ్యం

సాక్షి క్లాసిఫైడ్స్

Education

PG DISTANCE & EVENING COLLEGE

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీ దూర విద్య ద్వారా M.Sc, MBA, MCA, M.Com, MSW, MA (All) Distance & BLISC, MLISC రెగ్యులర్. హాస్టల్ వసతి కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410. [L-598811]

TUTIONS

■ 5th to 10th క్లాస్, ఇంటర్మీడియట్ (All Subjects) Diploma, B.Tech ట్యూషన్స్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ, అధ్యాపకులచే బోధన. Slow learners పై ప్రత్యేక శ్రద్ధ. హోమ్ ట్యూషన్స్ కూడా చెప్పబడును. మాధవినగర్, కర్నూలు. 96427 70487. [L-598812]

MATHS COACHING

■ B.Tech / Degree / Diploma / Inter వారికి Supply / Regulars కి; ECET - Long Term కి & NEET - Physics, Chemistry లకు కోచింగ్ ఇవ్వబడును. KNL - 94905 42826. [L-598755]

Real Estate

■ కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3.కి.మీల దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. (33x40) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: క్రిష్ణమూర్తి – 95330 49765. [L-598243]

PLOT FOR SALE

■ ప్లాట్లు.. ప్లాట్లు.. ఓర్వకల్లులో సోలార్ రోడ్డు హైవేకు 1.5 కి.మీ. దూరంలో నూతన వెంచర్‌లో ప్లాట్లు కలవు. సైజు: 28x40 (2–56) సెంట్లు కేవలం 1,70,000/– మాత్రమే. సెల్: 81064 22930. [L-598751]

TO-LET

■ Five flats available on single floor in a row balaji nagar kurnool on hyd nh 09945755615/ 9492406270 [WB-21976]

Services

ASTROLOGY

■ శ్రీ వైధీశ్వరన్ కోవిల్ నాడీ జ్యోతిష్యాలయం మీ బొటన వేలి గుర్తును, పుట్టిన తేది ఆదారంగా మీ యొక్క భవిష్యత్తు చెప్పి పరిష్కారం చెప్పబడును. పాత బస్టాండ్, కర్నూలు. 95028 85773, 73065 55033. [L-598756]

BUSINESS SERVICES

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

BUSINESS OFFER

■ కర్నూలు, పాణ్యం నియోజకవర్గ నిరుద్యోగ యువతీ / యువకులకు శుభవార్త! LED బల్బులు తయారు చేయుకుటీర పరిశ్రమ ఇంటి వద్దనే స్థాపించి నెలకు 20 వేల నుండి లక్ష రూపాయలు సంపాదించుకొనే అవకాశం. 83419 16648 (KNL), 93938 10489 (PAN) [L-598757]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర|| రేవతి – 91339 44326 & 91339 39826. [R-169]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు రూ. 2700/– సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. కొంటాం. నో చార్జెస్.శ్రీ మాధా కేండిల్స్. Cont : 75501 73997/75501 73998. [V- 680261]

■ చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884226]

SEPTIC TANK

■ సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని||లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, బంగారు పేట, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-598242]

GYNECOLOGY

■ ఉచిత కన్సల్టేషన్ గర్భిణీ, స్త్రీ వ్యాదులు, సంతాన లేమి వారికి ప్రతి రోజు సా|| 7 గం||ల నుండి 8 గం||ల వరకు ఉచిత కన్సల్టేషన్, చికిత్స. డా|| వై.శ్రీలక్ష్మి, M.S., (OBG & GYN) గర్భిణీ, స్త్రీ వ్యాధి నిపుణులు & ల్యాప్రోస్కోపిక్ సర్జన్, సాయి శ్రీనివాస హాస్పిటల్, ఇన్‌కం టాకీస్ ఆఫీసు ఎదురుగా, N.R.పేట, కర్నూలు. 83745 07821, 94407 77089. [L-598199]

Wanted

■ అర్జెంట్‌గా కావలెను. ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ నందు టెలికాలర్‌గా పని చేయుటకు చురుకైన అమ్మాయి కావలెను. వయస్సు: 25–30 సం||లు, అర్హత: డిగ్రీ, జీతం: 5000/-. సంప్ర: 08518 – 256070. [L-598815]

■ సుప్రీం 'ఇ' కొబ్బరి నూనె స్వచ్ఛమైనది, కల్తీలేని కోనసీమ కొబ్బరి నూనె 30 ML, 100 ML, 200 ML బాటిల్స్ మార్కెటింగ్‌కై ఏరియా వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర: 80082 84486. [L-598762]

■ నంద్యాల, బనగానపల్లె, ఎర్రగుంట్ల, తాడిపత్రి, తిరుపతి సమీపంలోగల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20-45, 8 గంటలు డ్యూటీ, జీతం: 8–10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598761]

■ డోన్ KVS హాస్పిటల్ నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ – 2, ANM / GNM Sisters - 3 కావలెను. డాక్టర్ సెల్: 95331 19937, 99663 76749. [L-598813]

■ కొత్తగా ప్రారంభించిన మా బ్రాంచిలో పని చేయుటకు 39 మంది స్త్రీ/పు లు కావలెను. జీ|| 10 వేలు + కమీషన్ 4200 + బోనస్ + ఫ్రీ రూం. అర్హత: 10th - Degree, Diploma/, ITI (P/F) శ్రీనివాస టాకీస్ ఎదురుగా, కల్లూరు రోడ్, కర్నూలు – 95502 50229. [L-598200]

■ Manpower కావలసిన వ్యాపార సంస్థలవారు వెంటనే సంప్రదించండి: మా సంస్థ నందు అన్ని రకాల అర్హతలు గల నిరుద్యోగ అభ్యర్థులు కలరు. క్యాషియర్స్, సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, డెలివరీ బాయ్స్, వెయిటర్స్, కలెక్షన్ ఏజెంట్స్. మా సంస్థ నందు జాబ్ కావాల్సిన నిరుద్యోగులు కూడా సంప్ర: LEYA JOB CONSULTANCY. 81427 08091. [L-598816]

■ S.L.V. గ్రూప్ నంద్యాల, కోవెలకుంట్ల, బనగానపల్లె బ్రాంచ్‌లో వర్క్ చేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 20–45, మంచి జీతం. 96763 07697. [L-598195]

■ నెల్లూరు, నాయుడుపేటలోగల Spare parts ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను. అర్హత: 10, వయస్సు: 20–45, 8 గంటలు డ్యూటీ, జీతం: 8–10 వేలు. రూము + భోజనం ఫ్రీ. సెల్: 97050 94215. [L-598194]

■ Kurnool (Dist) Gani Village, Green Ko Solar Plant నందు Security Guards గా పనిచేయుటకు Spot Join. Cell No: 9502993450, 9652764890, 8179104879. Ex Service & Civil Guard. [C-860821]

■ Wanted Management Trainees for a Publication Company in Kurnool Branch. Qualification: B.Com / BA / BSc., / MBA / B.Tech for more details ✆ 93979 07777 [B-520]

■ A well reputed educational group require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హెల్పర్స్ కా||. వ: 18–30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12–14,500 సాత్విక (ఎ) ప్రైజెస్, రెజిమెంటల్ బజార్, Sec. 8187842675. [H-691552]

■ అప్పా పోలీస్ అకాడమీ సమీపంలో ఉన్న శ్రీనిధి ఇంటర్ నేషనల్ స్కూలు కొరకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 7500+W/Off+ఉచిత భోజన వసతి. 9133079995, 9848503670. [H-693791]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లక్ష్యం మేరకు ఫారంపాండ్స్ పూర్తి చేస్తాం

– షోకాజ్ నోటీసులపై వివరణ ఇచ్చిన ఎంపీడీఓలు



కలెక్టర్‌ను కలిసిన ఎంపీడీఓలు

కర్నూలు (అర్బన్) : జిల్లాలో ఫారంపాండ్స్ నిర్మాణాలకు ఇబ్బందులున్నా, ఈ ఆర్థిక సంవత్సరం నాటికి లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని ఎంపీడీఓలు తెలిపారు. ఫారం పాండ్స్ నిర్మాణాల్లో 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న మండలాలకు చెందిన 45 మంది ఎంపీడీఓలకు ఈ నెల 19న కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో మంగళ వారం జిల్లా ఎంపీడీఓల సంఘం నాయకుడు ఎండీ అమృత్‌రాజ్ ఆధ్వర్యంలో దాదాపు 35 మంది ఎంపీడీఓలు జెడ్పీ సీఈఓను కలిసి వివరణ ఇచ్చారు. జిల్లాలో 37 వేల ఫారం పాండ్స్ నిర్మించాలని లక్ష్యంగా ఇచ్చారని, ఇందులో దాదాపు 17 వేలు వాటర్‌షెడ్స్ గ్రామాల్లో ఉన్నాయని చెప్పారు. వాటర్‌షెడ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, సిబ్బంది సహకారం లేకుంటే ఆయా గ్రామాల్లో లక్ష్య సాధన కష్టమన్నారు. నంద్యాల డివిజన్‌లో నీటి వసతి పుష్కలంగా ఉన్న గ్రామాల్లో ఫారంపాండ్స్ నిర్మాణాలకు రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. పడమటి తాలూకాల్లోని నల్లరేగడి భూములు, కొండ ప్రాంతాల్లో ఫారంపాండ్స్ తవ్వకం ఇబ్బందిగా ఉందన్నారు. తమకు వాహన సౌకర్యం లేనందున క్షేత్రస్థాయికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. సీఈఓ ఈశ్వర్ స్పందిస్తూ క్షేత్ర స్థాయి ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళతానన్నారు. సీఈఓను కలిసిన వారిలో ఎంపీడీఓలు నాగరాజునాయుడు, సిద్దలింగమూర్తి, వరలక్ష్మి, మాధవీలత, రమణమూర్తి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణను కూడా కలిసి వివరణ ఇచ్చారు.

అక్టోబర్ 2 నాటికి 159 ఓడీఎఫ్ గ్రామాలు

అక్టోబర్ 2వ తేదీ (గాంధీ జయంతి) నాటికి జిల్లాలోని 159 గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్ ఎంపీడీఓలను ఆదేశించారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో 359 నుంచి 274వ ర్యాంకుకు జిల్లా వచ్చిందని, రాష్ట్ర స్థాయిలో ఏడో ర్యాంక్‌లో ఉందని తెలిపారు. జాతీయ స్థాయిలో వందలోపు ర్యాంకుకు చేరుకోవాలనే లక్ష్యంతో ఎంపీడీఓలు, ఈఓఆర్‌డీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలకు ఒక్కొక్కరికి ఒక్కో గ్రామాన్ని దత్తత ఇచ్చినట్లు తెలిపారు.

సీపీఎస్ రద్దు కోసం పోరాటం

–ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కర్నూలు(న్యూసిటీ) : ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు కోసం పోరాడతామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న అధ్యక్షతన చేపట్టిన ఈ దీక్షను ఉద్దేశించి కత్తి నరసింహారెడ్డి మాట్లాడారు. 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కుదింపు, కుటుంబ పెన్షన్, పీఎఫ్ సంస్కరణలు తెరపైకి వచ్చాయన్నారు. సామాజిక బాధ్యతగా పెన్షన్ చెల్లించాల్సిన ప్రభుత్వాలు దాని నుంచి తప్పుకున్నాయన్నారు. రాష్ట్రంలో 94 వేల మంది ఉపాధ్యాయులు, 70 వేల మంది ఉద్యోగులు, దేశవ్యాప్తంగా 46, 83,792 మంది సీపీఎస్ పథకంలో ఉన్నారని తెలిపారు. సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇ.షన్మూర్తి, ఉపాధ్యక్షులు యు.సుబ్బరాయుడు, జి. బసవరాజు, రాష్ట్ర నాయకులు పి.శివశంకర్, వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు కె. నారాయణ, జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ ప్రసాద్‌రెడ్డి, కోశాధికారి ఎస్.గోకారి, జిల్లా నాయకులు సత్యనారాయణ, నాగేంద్రప్ప, నాగరాజు, జనార్దన్, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, దివాన్‌బీ, శ్రీదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు

– డీఈఓ వెబ్‌సైట్‌లో సీనియార్టీ జాబితా

కర్నూలు సిటీ: పదోన్నతులకు అర్హులైన ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని భాష పండితుల జాబితాను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ తాహెరా సుల్తానా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మొత్తం 96 మంది భాష పండితులకు పదొన్నతులు వచ్చే అవకాశం ఉంది. ఇందులో తెలుగు 72, హిందీ భాష పండితులు 24 మంది ఉన్నారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే బుధవారం సాయంత్రం 5 గంటలలోపు డీఈఓ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్లలో ఆధారాలతో అందజేయాలని చెప్పారు. అదే విధంగా పదొన్నతికి అర్హత ఉండి జాబితాలో పేరు లేనివారు సర్వీసు రికార్డు, అర్హత ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత గడువులోపు డీఈఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

వెబ్‌సైట్‌లో బదిలీ ఉత్తర్వులు

కర్నూలు సిటీ: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు నేటి నుంచి **www.cseap.gov.in** వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని డీఈఓ తహెరా సుల్తానా తెలిపారు. ప్రైమరీ హెచ్‌ఎంలు 63, గ్రేడ్–2 హెచ్‌ఎంలు 69, ఎస్‌ఏ లాంగ్వేజేస్ 60, పీఈటీ 122, స్కూల్ అసిస్టెంట్ నాన్ లాంగ్వేజ్.. గణితం 568, భౌతిక శాస్త్రం 392, సామాన్యశాస్త్రం 430, సాంఘిక శాస్త్రం 310, లాంగ్వేజ్ పండిట్.. తెలుగు 266, ఫిజికల్ డైరెక్టర్ 48, ఎస్‌జీటీ టీచర్లు 2197 బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారు ఉత్తర్వులు తీసుకోని ప్రస్తుతం పని చేసే స్కూళ్ల నుంచి రిలీవ్ అయ్యి సెప్టెంబరు 01న బదిలీ అయిన స్కూళ్లలో జాయిన్ కావాల్సి ఉంటుందన్నారు.

సబ్సిడీ రుణాల పంపిణీపై దృష్టి సారించండి

– బ్యాంకులకు కలెక్టర్ ఆదేశాలు

కర్నూలు(అగ్రికల్చర్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీసీ, ఎస్సీ, మైనార్టీ తదితర కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం తన చాంబరులో ఎల్‌డీఎంతో కలిసి ప్రధాన బ్యాంకుల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగిసినందున రుణాల పంపిణీపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నెల చివరి వరకు ఇవ్వాలన్నారు. వచ్చే నెల 1నుంచి 31 వరకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత యూనిట్ల గ్రౌండింగ్‌ను చేపట్టాలన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం మోహన్, ఏపీజీబీ ఆర్‌ఎం రామసుబ్బారావు, ఆంధ్ర బ్యాంకు డీజీఎం రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాహిత్య పోటీలు

కర్నూలు(కల్చరల్) : జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త ఎం.డి.వెంకటసుబ్బయ్య 106వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 31 నుంచి రెండు రోజులపాటు కళాశాల, పాఠశాల విద్యార్థులకు తెలుగు సామెతలు, జాతీయాలు, కవులు, రచయితలు అనే అంశంపై రాత పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంస్థ కార్యదర్శి రామశర్మ ఓ ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యార్థులకు సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు బుధవారపేటలోని కేశవ మెమోరియల్ స్కూల్‌లో, కళాశాల విద్యార్థులకు 31న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలకు స్థానిక సిల్వర్‌జూబ్లీ కళాశాలలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

వినాయకునికి కుంకుమార్చన

కర్నూలు(న్యూసిటీ) : గట్టయ్య నగర్‌లోని వరసిద్ధి వినాయక భక్త బృందం వంద మంది మహిళలచే వినాయకస్వామికి కుంకుమార్చన చేశారు.ముందుగా అష్టోత్తర శతనామావళి మంత్రాలను పఠించారు. ప్రతి ఏటా స్వామికి కుంకుమార్చనలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తబృందం కార్యదర్శి టి. పుల్లయ్య, వి. విజయమోహన్, వి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజీ మాదన్న మృతికి సంతాపం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): సీపీఐ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏపీ రైతు సంఘంజిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న మృతికి సీపీఎం సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. బీజీ మాదన్న హఠాన్మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయన ఎమ్మిగనూరు ప్రాంతంలో సీపీఐ, ప్రజా సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతున్నట్లు వివరించారు.

సమాజంలో పోస్టాఫీసులది ప్రముఖ పాత్ర

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ప్రజా అవసరాలు తీర్చడంలో పోస్టాఫీసులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు అన్నారు. కర్నూలు హెడ్ పోస్టాఫీసు డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎద్దుల డేవిడ్ మంగళవారం ఎస్టీబీసీ డిగ్రీ కళాశాలలో పోస్టల్ సేవింగ్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఉత్తరాలకే పరిమితమైన పోస్టాఫీసులు కాలానుగుణంగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. త్వరలో పేమెంట్ బ్యాంక్‌ను స్థాపించనుందన్నారు. అనంతరం డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎద్దుల డేవిడ్ నలుగురు మెరిట్ విద్యార్థులకు వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ నూరుల్లా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మహబూబ్‌బాషా, కళాశాల ప్రిన్సిపాల్ మనోరమ అల్బర్ట్ పాల్గొన్నారు.


శ్రీసాయికృష్ణ డిగ్రీ కాలేజీలో డా.అన్వర్ హుసేన్‌ను సన్మానిస్తున్న దృశ్యం


శ్రీలక్ష్మీ స్కూల్లో వేడుకల్లో పాల్గొన్న తిరుమల తిరుపతి ప్రచార పరిషత్ సభ్యులు, హెచ్‌ఎం మాధవీలత


భాష్యం స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

కర్నూలు సిటీ:

గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలుగు భాష దినోత్సవ వేడుకలను నగరంలోని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మాతృభాషపై నాటకాలు, పాటలు, తెలుగు సంప్రదాయ వేషధారణతో ప్రదర్శనలిచ్చి తెలుగు భాష గొప్పతనాన్ని చాటారు. స్థానిక బుధవారపేటలోని శ్రీచైతన్య స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఏజీఎం సురేష్, ప్రముఖ రచయిత ఎలమర్తి రమణయ్య, ప్రిన్సిపల్ రమణకుమార్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బిక్యాంపులోని సిల్వర్‌జూబ్లీ కాలేజీలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్‌ఖాదర్, జేఎస్‌ఆర్‌కే శర్మ, తెలుగు శాఖ అధ్యక్షుడు విజయ్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ పార్వతిదేవి, డాక్టర్ జగన్ పాల్గొన్నారు. స్థానిక సెయింట్ లార్డ్స్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ స్కూల్ డైరెక్టర్ ఎస్.శ్రీనాథ్‌రెడ్డి, హెచ్‌ఎం మేరి షర్మిల పాల్గొన్నారు. అలాగే డాక్టర్స్ కాలనీలోని భాష్యం స్కూల్‌లో నిర్వహించిన మాతృభాష దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు తెలుగు కవులు, వక్తల వేషధారణలో పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్, లిటిల్ ఛాంప్స్ మాధవీలత, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. ఎన్‌ఆర్ పేటలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత జంధ్యాల రఘుబాబు హాజర వాడుకభాష ప్రాముఖ్యాన్ని తెలియజేశారు. ప్రిన్సిపల్ ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.


సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు


శ్రీచైతన్య స్కూల్‌లో ప్రముఖ రచయిత ఎలమర్తి రమణయ్యను సన్మానిస్తున్న దృశ్యం

గిడుగు అడుగుజాడల్లో నడుద్దాం

తెలుగుభాషా దినోత్సవంలో వక్తలు

కర్నూలు(అర్బన్): వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి అడుగుజాడల్లో నడిచి అచ్చ తెలుగు భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రస్తుత తరంపై ఉందని కర్నూలు ప్రభుత్వ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ వసుంధర తెలిపారు. కళాశాలలో మంగళవారం ఉదయం జరిగిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన సాహిత్య సభలో ఆమె తెలుగు భాష ఔన్నత్యం గురించి వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత ఇనాయతుల్లా మాట్లాడుతూ గ్రాంధిక భాషపై తొలి పిడుగులా, వ్యవహారిక భాషోద్యమ తొలి అడుగుగా నడిచి తెలుగు మాండలికాలకు అగ్రతాంబూలం ఇచ్చిన గిడుగు రామ్మూర్తి బాటలో నడుస్తూ తెలుగు భాష సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేయాలన్నారు. గిరిజనుల సవర భాషను నేర్చుకుని ఆ భాష ఔన్నత్యం కోసం జీవితాన్నే అంకితం చేసిన గిడుగు ఆదర్శప్రాయుడన్నారు. అనంతరం బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ వసుంధర, అధ్యాపకులు సురేష్, మద్దిలేటి, ప్రభుదాస్ వక్త ఇనాయతుల్లాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ కరీముల్లా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రచయిత, వ్యాఖ్యాత ఇనాయతుల్లాను సన్మానిస్తున్న కర్నూలు ప్రభుత్వ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

కర్నూలు సిటీ: తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్టీయూ భవనంలో ఎస్టీయూ జిల్లా అద్యక్షులు జి.వి.ఎస్ ప్రసాద్‌రెడ్డి అద్యక్షతన తెలుగు భాష పండితులు, వ్యాయమా టీచర్లను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు షన్మూర్తిలు మాట్లాడారు. తెలుగు భాషకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు. అదే విధంగా మాతృ భాషకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేసి, క్రీడలను చదువుతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష పండితులు వెంకట్రామిరెడ్డి, రామన్న, వ్యాయామ ఉపాధ్యాయులుశ్రీనాథ్, జాకీర్‌లను సన్మానించారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఆర్థిక కార్యదర్శి గోకారి, ఆర్‌యూపీపీ నాయకులు రఘు, నాగేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్సీ

కర్నూలు సిటీ: ఓర్వకల్లు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులను ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ హాస్పటల్ చికిత్స పొందుతున్న విద్యార్థులను, మరణించి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కర్నూలు(రాజ్‌విహార్): అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ఎం.గోపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కొత్తబస్టాండ్ సమీపంలోని మైక్యూర్ హాస్పిటల్‌లో డాక్టర్లు, నర్సులు, సెక్యూరిటీ సిబ్బందికి అగ్నిప్రమాదాలు, వాటిని ఎదుర్కోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పే పరికరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ నదీమ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సత్యవతి, హెచ్‌ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

రవీంద్రలో వక్తృత్వ పోటీలు

కర్నూలు సిటీ: నగర శివారులోని వెంకయ్యపల్లె దగ్గర ఉన్న రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు భాషపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో చాలా మంది విద్యార్థులు పాల్గొని మాతృభాషపై మమకారాన్ని చాటి చెప్పారని ఆ కాలేజీ చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్ అన్నారు. తెలుగు భాష అనేది కన్నతల్లి లాంటిదని, ఎంత స్థాయికి వెళ్లినా కూడా మాతృభాషను మరువకూడదని అన్నారు. వైస్ చైర్మెన్ జి.వంశీధర్ మాట్లాడుతూ తెలుగు భాషపై ఇంజినీరింగ్ విద్యార్థులకు మక్కువ ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సతీష్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు బి.శ్రీదేవి, ఐఎస్‌టీఈ కన్వీనర్ సి.అహల్య, ప్రోగ్రామ్ అధికారి ఎం.అనంతలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్దిష్ట కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?

N. Vijayender Reddy

Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK POs, Clerks *Special*
Also useful for Groups *& Other Exams*

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



పని చేయకపోతే ఇంటికే

– జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): మొక్కలు నాటేందుకు అనువైన వర్షాలు పడుతున్నా పలువురు డీఆర్‌డీఏ సిబ్బంది పనీపాట లేకుండా తిరుగుతున్నారని, వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం మంచిదని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉద్యానశాఖ, డీఆర్‌డీఏ–వెలుగు, డ్వామా, అటవీ శాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పండ్లతోటల అభివృద్ధి, అవెన్యూ ప్లాంటేషన్, మొక్కలు నాటే కార్యక్రమాలపై సమీక్షించారు. కొన్ని మండలాల్లో ప్రగతి అధ్వానంగా ఉండటంపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవెన్యూ ప్లాంటేషన్, మొక్కలు నాటడంలో పత్తికొండ క్లస్టర్ పూర్తిగా వెనుకబడి ఉండటం, ఏపీఎం మాటతీరు సరిగాలేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఏపీఎంను విధుల నుంచి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

తొలగించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లక్ష్యాలు పూర్తి చేయడంలో ఐదారు మినహా మిగతా మండలాలు పురోగతి సాధించలేదని, వారం రోజులు సమయం ఇస్తున్నామని ప్రగతి చూపకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే నెల 15 నాటికి పిట్టింగ్ పూర్తి చేయాలని, ఈ నెలాఖరులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సామాజిక వన విభాగం డీఎఫ్ఓ యశోదబాయి, డ్వామా పీడీ పుల్లారెడ్డి, డీఆర్‌డీఏ డీపీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రెండంకెల వృద్ధిరేటు సాధించండి

కర్నూలు(అగ్రికల్చర్): రెండంకెల వృద్ధిరేటు సాధించేందుకు వ్యవసాయ శాఖ యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో వ్యవసాయశాఖ ఏడీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... గతేడాది రెండంకెల అభివృద్ధి రేటును సాధించడంలో జిల్లా ప్రముఖ స్థానంలో ఉందని, అదే తరహాలో ఈ ఏడాది కూడా సాధించాలన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా కాల్వల కింద ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటి వరకు 4.53 లక్షల హెక్టార్లలో పంటలు వేశారని, మిగిలిన భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. మండలాలు, గ్రామాల వారిగా రైతులతో జేఎల్‌జీ గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ గ్రూపులకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు చేపట్టాల్సిన పనులపై సలహాలు, సూచనలు ఇవ్వాలని ఏడీఏలను ఆదేశించారు. సమావేశంలో జేడీఏ ఉమామహేశ్వరమ్మ, డీడీఏ మల్లికార్జునరావు, అగ్రానమీ ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

డీఆర్ఎం అరుణ్ కుమార్ జైన్


కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం అరుణ్‌కుమార్ జైన్

కర్నూలు (రాజ్‌విహార్): ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. మంగళవారం ఆయన కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు తగిన వసతులు, సౌకర్యవంతమైన ప్రయాణాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రయాణికులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమీపంలోని అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లోని వస్తువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మక్బూల్ హుసేన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ల తనిఖీ

వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని బోగోలు, వెల్దుర్తి రైల్వేస్టేషన్లను మంగళవారం దక్షణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ రీజనల్ మేనేజర్ (డీఆర్ఎం) అరుణ్‌కుమార్ జైన్ తనిఖీ చేశారు. వెల్దుర్తిలో స్టేషన్‌ను, సిబ్బంది క్వార్టర్స్‌ను పరిశీలించారు. క్వార్టర్స్ ఉపయోగంలోకి తెచ్చేందుకు వెంటనే సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశాంచారు. ఆయన వెంట డివిజనల్ బ్రాంచ్ మేనేజర్లు, సీనియర్ డీఈఎం కోఆర్డినేటర్ ప్రసాద్, సీనియర్ డీఎస్‌టీ రాజీవ్‌కుమార్, డీఈఈ రమణ, తదితరులు ఉన్నారు.

'కట్టమంచి' యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి


స్కూల్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ నాయకులు

కర్నూలు సిటీ: కట్టమంచి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారణమైన ఆ పాఠశాల యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కట్టమంచి స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ విద్యార్థిని మృతిపై ప్రభుత్వం ఇంత వరకు స్పందించక పోవడం దారుణమన్నారు. తక్షణమే స్పందించి పెరెంట్స్‌కు పరిహారం చెల్లించాలని కోరారు. అదే విధంగా విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని చెప్పారు. అధికారులు స్పందించి యాజమాన్యాన్ని అరెస్ట్ చేసి, స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ నాయకులు చంద్రప్ప, ఆనంద్, ఓబులేష్, రాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా రాణించాలి

– కలెక్టర్ సత్యనారాయణ




ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ (ఇన్‌సెట్లో) టెన్నిస్ క్రీడాకారిణి జాఫ్రీన్‌ను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్

కర్నూలు (టౌన్): హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా క్రీడాకారులు, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1928, 1932, 1936 ఒలింపిక్ క్రీడల్లో భారతదేశానికి స్వర్ణ పతకం సాధించడంలో ధ్యాన్ చంద్ కీలకపాత్ర పోషించారని చెప్పారు. క్రీడల పట్ల ఆసక్తి చూపితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. మన జిల్లాకు చెందిన జాఫ్రీన్ ప్రపంచ స్థాయి టెన్నిస్‌లో పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. పిల్లల్లో చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంపొందించేందుకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వివిధ క్రీడల్లో రాణించిన క్రీడకారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో సెట్కూరు సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన


సదస్సులో ప్రసంగిస్తున్న ఎం.ఎ.సోమశేఖర్

కర్నూలు : నగరంలోని బుధవారపేటలోని బాలభారతి హైస్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎ.సోమశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పేదలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్ ఏర్పాటు చేశారని, రాజీ మార్గంలో సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసే విధానాన్ని, మహిళా చట్టాలు, గృహహింస, డీవీసీ, 498ఏ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆదినారాయణరెడ్డి, రవిరాజు, దేవకి తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ అభివృద్ధికి సహకారం

– టీజీ భరత్

కర్నూలు (టౌన్): రగ్బీ క్రీడ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని టీజీవి గ్రూపు సంస్థల అధినేత, కోఆర్డినేటర్ టీజీ భరత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మౌర్య ఇన్ దర్బార్ హాలులో విదేశాల నుంచి వచ్చిన రగ్బీ అంబాసిడర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమెరికా, యూరప్ దేశాల్లో రగ్బీ క్రీడకు విపరీతమైన క్రేజ్ ఉందన్నారు. ఈ క్రీడ మనదేశంలో దినాదినాభివృద్ధి చెందుతోందన్నారు. నగరంలోని బాలబాలికలకు క్రీడపై అవగాహన, మెలకువలు నేర్పించేందుకు విదేశాల నుంచి రగ్బీ కోచ్‌లను పిలిపించామని చెప్పారు. 29 నుంచి 2 వ తేదీ వరకు 11 వేల విద్యార్థులకు దశల వారీగా రగ్బీపై శిక్షణ అందిస్తున్నట్లు రగ్బీ అంబాసిడర్‌లు జేమ్స్ (ఇంగ్లాండ్), ఇయాన్ టైలర్ (ఆస్ట్రేలియా) దేవ్ కుక్‌బర్న్ (యు.కె. స్కాట్‌లాండ్), ఆలెన్ హారీస్ (వేల్స్) చెప్పారు.



రగ్బీ అంబాసిడర్‌లతో టీజీ భరత్

కర్నూలు | బుధవారం | ఆగస్టు | 30 | 2017
సాక్షి



మట్టి వినాయకుడితో నంద్యాల ఏకలవ్య నగర్‌కు చెందిన ఉదయ కిరణ్, హేమంత్, మోహన్, వేణు, సాయి ఈశ్వర్

మట్టి వినాయకుడికి జేజేలు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తాయని హెచ్చరిస్తూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలని ప్రకృతి ప్రేమికులు ఏటా పిలుపునిస్తున్నారు. అయినా భక్తుల్లో పూర్తి స్థాయిలో చైతన్యం లేకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఈ క్రమంలో 'సాక్షి' కూడా ఉద్యమంలో భాగస్వామవుతూ 'సెల్ఫీ గణేశా'కు పిలుపునిచ్చింది. చాలా మంది భక్తులు మట్టి వినాయకులతో జ్ఞాపకంగా తీసుకున్న సెల్ఫీలను సాక్షికి పంపారు. వాటిలో కొన్ని ఇలా..

- కర్నూలు (రాజ్‌విహార్)




జి. భవాని, ఎమ్మిగనూరు



కృష్ణ, ఎమ్మిగనూరు



ఉదయ్ సోదరులు, కర్నూలు



నిఖిల్, బాలాజీ నగర్, కర్నూలు



లవణ్, హరి, సాత్విక్..
నూనెపల్లె, నంద్యాల



పవన్ కుమార్,
జీరంగిపేట, ఆదోని



ఎమ్మిగనూరు ముగతిపేటలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడితో భక్తబృందం

బైబై గణేశా!

పార్వతీ తనయా.. వెళ్లి రావయ్యా అంటూ బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. భారీ ఊరేగింపులు.. డప్పుల హోరులు.. భక్తుల నృత్యాలు.. కాషాయ జెండా రెపరెపలు.. రంగుల్లో తడిసి ముద్దైన భక్తుల కేరింతలతో వినాయక నిమజ్జనోత్సవాలు అంబరాన్ని తాకుతున్నాయి. వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన గణపతి విగ్రహాలను ఐదో రోజు మంగళవారం కొన్ని ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. ఆదోనిలో భక్త జనుల ఆనందోత్సాహాల మధ్య నిమజ్జనం రాత్రి వరకు సాగింది. సమీపంలోని ఎల్లెల్సీ కాల్వలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పట్టణంలో నెలకొల్పిన దాదాపు 400 విగ్రహాలను నిమజ్జనం చేశారు. నందికొట్కూరు, నంద్యాల, కోసిగి తదితర ప్రాంతాల్లో జై గణేశా.. బైబై గణేశా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.



ఆదోని.. లడ్డు ప్రసాదంతో పట్టణ ప్రముఖులు



ఆళ్లగడ్డ.. గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవంలో కళాకారుల ప్రదర్శన



నందికొట్కూరు.. ఊరేగింపులో చిన్నారుల సందడి



కోసిగి మండలం కామన్‌దొడ్డిలో ఉట్టి కొడుతున్న భక్తుడు



నందికొట్కూరులో.. వినాయక విగ్రహాల ఊరేగింపును తిలకిస్తున్న భక్తులు



కోసిగిలో భక్తుల ఆనందోత్సవాలు



ఆదోనిలో నిమజ్జన దృశ్యం



పోలకల్‌లో ప్రసాదాలను వేలం వేస్తున్న నిర్వాహకులు



పోలకల్‌లో ఆకట్టుకున్న కళాకారుల వినూత్న వేషధారణ



ఆదోనిలో.. భక్తజనసందోహం మధ్య సాగుతున్న వినాయకుడి శోభాయాత్ర



ముచ్చుమర్రి పుష్కర ఘాట్‌లో గణేష్ నిమజ్జనం



మహానందిలో.. నృత్యం చేస్తున్న కళాకారులు



మహానంది క్షేత్రం మీదుగా నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు



నంద్యాలలో.. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



ఆళ్లగడ్డలో.. వినాయకుడి విగ్రహాల ఊరేగింపు



నంద్యాల చెరువు కట్టపై పార్వతీదేవి, వినాయకుడి విగ్రహాలు



నంద్యాలలో.. నృత్యం చేస్తున్న యువకుడు



మహానందిలో.. భక్తుల ఆనందహేల



సున్నిపెంటలో.. బొజ్జగణపయ్యల ఊరేగింపు

మహా ప్రసాదం

నంద్యాలవ్యవసాయం: బొజ్జగణపయ్య వద్ద ప్రసాదంగా ఉంచిన లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతున్నారు. మంగళవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలంలో భక్తులు పాల్గొని కైవసం చేసుకున్నారు. నంద్యాల పట్టణంలోని సంఘపేటలో వినాయక స్వామి 13కేజీల లడ్డును వేలం వేయగా రైతు వెంకటసుబ్బయ్య రూ.28వేలకు పాట పాడి దక్కించుకున్నాడు.

తుగ్గలి : తుగ్గలి ఆంజినేయస్వామి ఆలయం వద్ద ప్రతిష్టించిన స్వామి వారి లడ్డూకు నిర్వహించిన వేలం పాటలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు బోడబండ సాలప్ప రూ.41వేలకు పాడి దక్కించుకున్నారు. కొండయ్య బజారు వద్ద వేలం పాటలో జి.ప్రభాకర్ రూ.1.03 లక్షలు, మరోచోట గట్టు రామాంజిని రూ.43 వేలు, చింకారప్ప రూ.35 వేలకు దక్కించుకున్నారు. లడ్డు దక్కించున్న వారిని గ్రామంలో ఊరేగించారు.



నంద్యాలలో స్వామి ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న వెంకటసుబ్బయ్య, తదితరులు



తుగ్గలిలో స్వామి వారి లడ్డును దక్కించుకున్న సాలప్పను అభినందిస్తున్న భక్తులు